గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
మంగళవారం - 24 - సెప్టెంబర్ - 2024

# పని ఒత్తిడితో పాటు ఒత్తిడి నిర్వహణ బోధన జరగాలి

ఢిల్లీ: విద్యార్థులకు విద్యను అందించడంతో పాటు పని ఒత్తిడి నిర్వహణ మీద బోధన జరగాల్సి ఉందని, సీఏ చదివిన యువతి పని ఒత్తిడిని భరించలేకపోయిందన్న వార్త తనను కలచివేసిందన్నారు. అయితే నిర్మలా సీతారామన్ ఏ కంపెనీ పేరు, యువతి పేరును ప్రస్తావించలేదు. కానీ ఇటీవల యర్నెస్ట్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు పని ఒత్తిడిని జయించడం కూడా విద్యా సంస్థలు బోధించాలన్నారు. ఆమె వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడకుండా... పని ఒత్తిడిని జయించడం గురించి మాట్లాడటం సరికాదని కాంగ్రెస్ పేర్కొంది. కార్పోరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని, కార్పోరేట్ శ్రమ దోపిడీకి గురైన అన్నాసెబాస్టియన్ వంటి వారి బాధలు పట్టవని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విమర్శించారు. బాధితురాలికి, ఆమె కుటుంబానికి అండగా నిలవాల్సింది పోయి... ఆమెదే తప్పన్నట్లుగా మాట్లాడటం సరికాదన్నారు. క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన చార్టర్డ్ అకౌంటెన్సీ చేసిన యువతికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం లేదని శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది మండిపడ్డారు. పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి ఆర్థికమంత్రి మాట్లాడాలని హితవు పలికారు. సన్నిత అంశాల పట్ల ఆచితూచి మాట్లాడాలన్నారు.

## చందమామపై బయటపడ్డ భారీ బిలం..
# ప్రగ్యాన్ రోవర్ పరిశోధనలో గుర్తింపు

ఢిల్లీ: చంద్రుడి దక్షిణ ధ్రువంపై భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) విజయవంతంగా విక్రమ్ ల్యాండర్ ను దింపిన విషయం తెలిసిందే. చంద్రయాన్ 3 ప్రాజెక్టులో భాగంగా విక్రమ్ ల్యాండర్ తో పాటు ప్రగ్యాన్ రోవర్ ను ఇస్రో చంద్రుడిపైకి పంపింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన తర్వాత ప్రగ్యాన్ రోవర్ అక్కడి పరిస్థితిని ఫొటోలు తీసి పంపించింది. విక్రమ్ ల్యాండర్ నుంచి కొద్దిదూరం పాటు ప్రయాణించి చుట్టుపక్కల ప్రాంతాలను ఎక్స్ ప్లోర్ చేసింది. ఈ క్రమంలోనే అక్కడ భారీ బిలంను గుర్తించింది. ల్యాండ్ అయిన ప్రదేశాన్ని, దాని చుట్టుపక్కల ప్రాంతాలను ప్రగ్యాన్ రోవర్ ఫొటోలు తీసి విక్రమ్ ల్యాండర్ కు పంపగా.. విక్రమ్ వాటిని ఇస్రోకు చేరవేసింది. ఇలా అందుకున్న ఫొటోలను ఇస్రో శాస్త్రవేత్తలు విశ్లేషించి ఈ బిలంను గుర్తించారు. దాదాపు 160 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ బిలం చాలాకాలం కిందటే ఏర్పడిందని వారు అంచనా వేస్తున్నారు. సాధారణంగా అగ్ని పర్వతం బద్దలైనపుడు ఇలాంటి బిలాలు ఏర్పడతాయని చెప్పారు. చంద్రుడి సౌత్ పోల్ కు సుమారు 350 కిలోమీటర్ల దూరంలో ఈ బిలం ఉందని వివరించారు. కాగా, చంద్రుడి ఉపరితలంపై విజయవంతంగా ల్యాండైన విక్రమ్, అందులో పంపిన ప్రగ్యాన్ రోవర్ ప్రస్తుతం స్లీపింగ్ మోడ్ లో ఉన్నాయి. అక్కడ రాత్రి సమయం దాదాపు మనకు పద్నాలుగు రోజులు.. ఆ సమయంలో ఉష్ణోగ్రతలు మైనస్ కు పడిపోతాయని, ఆ ఉష్ణోగ్రతలో విక్రమ్ ల్యాండర్, ప్రగ్యాన్ రోవర్ లు పనిచేయలేవని సైంటిస్టులు వివరించారు. వాటి బ్యాటరీలు పూర్తిగా డ్రై అయిపోయాయని వివరించారు. ప్రస్తుతం అవి రెండూ చంద్రుడిపై నిద్రిస్తున్నాయని సైంటిస్టులు చెప్పారు.

## బిజెపి, ఆరెస్సెస్ విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నాయి

జమ్మూ కాశ్మీర్ : బిజెపి దాని సైద్ధాంతిక గురువు అయిన ఆరెస్సెస్‌లు దేశమంతటా విద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో సెప్టెంబర్ 25న రెండోదశ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పూంచ్ జిల్లాలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బిజెపి, ఆరెస్సెస్ నేతలు ఎక్కడికి వెళ్లినా కులాలు, ప్రాంతాలు, రాష్ట్రాలు, భాషల మధ్య విభేధాలు సృష్టించి సంఘర్షణను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు. పహారీ, గుజ్జర్ వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు బిజెపి ప్రయత్నించింది. అయితే, ఆ పార్టీ చేసిన ఈ ప్రాజెక్టు విఫలమైంది' అని ఆయన అన్నారు. అందరినీ ఏకతాటిపైకి తెచ్చి, ప్రతిఒక్కరికీ వారి హక్కులను కల్పించేందుకు కాంగ్రెస్ ముందుకు సాగుతుంది. ప్రజలు కోరుకునేది, వారు ఏ పని చేయాలన్నా తాను పార్లమెంటులో ఎలాంటి సమస్యనైనా ప్రస్తావించేందుకు తాను సిద్ధమని, దానికి జమ్మూ కాశ్మీర్ ప్రజలు సూచనలివ్వడమే తరువాయి అని రాహుల్ పేర్కొన్నారు. లోక్‌సభ ఫలితాల తర్వాత ప్రతిపక్షాలు బలం పుంజుకున్నాయి. ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు, విధానాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఐక్యంగా నిలబడుతున్నాయి. దీంతో ప్రధాని నరేంద్రమోడీ విశ్వాసం కోల్పోయినట్లు ఆయన ముఖంలో స్పష్టంగా కనిపిస్తుంది. మేమంతా కలిసి ఆయనను సైకలాజికల్‌గా ప్రభావితం చేశాము. ఆయన ఒకప్పటిలా లేరని రాహుల్ అన్నారు. ఇండియా బ్లాక్ విద్వేషాలకు, హింసకు వ్యతిరేకం. బిజెపి అనుసరిస్తున్న ఈ అజెండాను 'ఇండియా బ్లాక్ ప్రేమ, కరుణలతో' ఎదుర్కొంటుంది అని రాహుల్ వ్యాఖ్యానించారు. కేంద్రపాలిత ప్రాంతాలను రాష్ట్రాలు, లేదా రాష్ట్రాలను కొత్త రాష్ట్రాలుగా విభజించడం జరుగుతుండగా.. ఒక్క జమ్మూ కాశ్మీర్‌నే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం చరిత్రలో ఇదే తొలిసారి అని రాహుల్ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కావూరీహిల్స్ పార్క్‌లోని స్పోర్ట్స్ అకాడమీని తొలగించిన హైడ్రా

హైదరాబాద్: హైదరాబాదులో ప్రభుత్వ భూములు, చెరువులు కుంటలలో ఆక్రమణలను తొలగించే పనిలో హైడ్రా దూసుకుపోతోంది. అక్రమార్కులకు సింహస్వప్నంగా మారింది. భారీ నిర్మాణాలను, ఖరీదైన విల్లాల విషయంలోనూ వెనుకడుగు వేయడంలేదు. తాజాగా సోమవారం ఉదయం మాదాపూర్ లో హైడ్రా బుల్డోజర్లు తొలగింపులు చేపట్టాయి. కావూరీహిల్స్ లోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నాయి. స్థానిక పార్కులో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగించారు. కొంతకాలంగా ఈ అకాడమీపై కావూరిహిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేస్తుండడంతో తాజాగా రంగంలోకి దిగిన హైడ్రా.. బుల్డోజర్లతో అక్రమ నిర్మాణాలను తొలగించింది. కావూరీహిల్స్ పార్క్ అంటూ అధికారులు అక్కడ బోర్డు ఏర్పాటు చేశారు. అయితే, కావూరీహిల్స్ అసోసియేషన్ నుంచి ఈ స్థలాన్ని లీజుకు తీసుకుని స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేశామని నిర్వాహకులు చెబుతున్నారు. 25 ఏళ్లకు లీజుకు తీసుకున్నామని, ఆ గడువు పూర్తికాకముందే తొలగిస్తున్నారని ఆరోపించారు. అయితే, కోర్టు ఆదేశాలతోనే కావూరీహిల్స్ పార్క్ లో ఆక్రమణలను తొలగించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు.

## లడ్డూ ప్రసాదం కల్తీ.. శ్రీవారి ఆలయంలో శాంతి హోమం

తిరుమల: శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ ఘటన నేపథ్యంలో ఆలయంలోని యాగశాలలో టీటీడీ శాంతి హోమం నిర్వహిస్తున్నది. పాత్రశుద్ధి, యంత్రశుద్ధి, స్థల శుద్ధితో పాటు పంచగవ్య ప్రోక్షణతో ప్రాయశ్చిత్తం కార్యక్రమం కొనసాగుతున్నది. దోష నివారణ ఆలయ యాగశాలలో ఉదయం 6 గంటలకు ప్రారభమైన హోమం 10 గంటలకు ముగియనుంది. హోమంతోపాటు అన్ని పోటుల్లో అర్చకులు సంప్రోక్షణ చేయనున్నారు. వాస్తు యాగం అనంతరం లడ్డూపోటు, విక్రయాశాలలో వాస్తు శుద్ధి చేయనున్నారు. విమాన ప్రాకారం దగ్గర 3 హోమగుండాలతో మహా క్రతువు కొనసాగుతున్నది. 8 మంది అర్చకులు, ముగ్గురు ఆగమ సలహాదారులతో యాగం నిర్వహిస్తున్నారు. సమస్త దోష పరిహారం, సంశయాల నివృత్తి కోసం ప్రత్యేక సంకల్పంతో టీటీడీ ఈ యాగం ఏర్పాటు చేసింది. లడ్డూ పోటు, ద్రవ్యశాల, ఆలయ ప్రాంగణంతో పాటు గర్భాలయంలో సంప్రోక్షణ చేయాలని నిర్ణయించారు. హోమం తర్వాత అర్చకులు పంచగవ్య ప్రోక్షణ నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో శ్యామలరావు మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూకు వాడే ఆవు నెయ్యిలో దోషం వల్ల అపచారం కలిగిందన్నారు. దీనికి ప్రాయశ్చిత్తంగా హోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హోమం తర్వాత అన్ని పోటుల్లో సంప్రోక్షణ చేస్తామన్నారు. కాగా, లడ్డూ పవిత్రత దోష పరిహారం కోసమే యాగం నిర్వహిస్తున్నామని అర్చకులు అన్నారు. సందేహాల నడుమ ముందుకు సాగలేమని, అందుకే శాంతియాగం నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు రామకృష్ణ దీక్షితులు చెప్పారు.

# ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్ దే

మొదటి పేజి తరువాయి

శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ.. ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ పై తనకున్న భక్తిని చాటుకున్నారు. గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు. ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్ దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్ కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనా బాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరించారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి ఇక్కడికి (సీఎంవోకు) వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.

# నువ్వు ఏంచేసినా నడుస్తుందనుకుంటున్నావా?

మొదటి పేజి తరువాయి

అరిచి గీపెట్టి, హైరేంజిలో బుకాయిస్తే మీ పాపాలు కొట్టుకుని పోతాయా? అని ప్రశ్నించారు. శ్రీవారికి తీరని ద్రోహం చేసి చరిత్రహీనులయ్యారని... ఇప్పుడు న్యాయమా? ధర్మమా? అంటూ నీతి వచనాలు పలుకుతున్నారని చంద్రబాబు విమర్శించారు. గతంలో సోనియా గాంధీ, అబ్దుల్ కలాం వంటివారే తిరుమల వచ్చినప్పుడు, వెంకటేశ్వరస్వామిపై నమ్మకం ఉందని అఫిడవిట్ ఇచ్చారని, వాళ్లకంటే మీరు గొప్పవాళ్లా? అని నిలదీశారు. భూమన తన కుమార్తె పెళ్లిని క్రైస్తవ సంప్రదాయం ప్రకారం చేశారని చంద్రబాబు వెల్లడించారు. అలాంటి వ్యక్తికి టీటీడీ చైర్మన్ పదవి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్రలో ఎప్పటికీ క్షమించరాని నేరం చేశారని అన్నారు. కాగా, తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఐజీ స్థాయి అధికారితో సిట్ వేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయిస్తామని, సిట్ దర్యాప్తు చేసి రిపోర్టు ఇస్తుందని తెలిపారు. ప్రజల మనోభావాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో జరిగిన అపచారం తొలగిపోయేందుకు రేపు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు శాంతిహోమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పంచద్రవ్య సంప్రోక్షణ కూడా చేపడతామని పేర్కొన్నారు.

# గిన్నిస్ బుక్ లోకి ఎక్కిన మెగాస్టార్ చిరంజీవి...

## నాకు ఈ గిన్నిస్ రికార్డు దక్కడానికి కారణం అదే అనుకుంటా!: చిరంజీవి

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కీర్తికిరీటంలో మరో కలికితురాయి చేరింది. భారతీయ సినీ చరిత్రలో ఒక అపురూపమైన నటుడు అని గుర్తిస్తూ ఆయనకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ సముచిత స్థానం కల్పించింది. తన సుదీర్ఘ సినీ కెరీర్ లో 156 సినిమాల్లో 537 పాటల్లో 24,000 డాన్స్ మూవ్స్ చేసినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో మెగాస్టార్ చిరంజీవి పేరు నమోదైంది. ఇవాళ హైదరాబాదులోని ఐటీసీ కోహినూర్ హోటల్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రకటన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చిరంజీవి, గిన్నిస్ బుక్ ప్రతినిధులు, బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్, టాలీవుడ్ ప్రముఖులు, మెగా కుటుంబ సభ్యులు, ఇతర రంగాలకు చెందినవారు హాజరయ్యారు. బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్న చిరంజీవి... అనంతరం మాట్లాడుతూ, నేను ఎదురు చూడని గొప్ప గౌరవం ఇది అని అభివర్ణించారు. నటన మీద కన్నా డాన్స్ మీద నాకున్న ఇష్టమే ఈ గిన్నిస్ అవార్డు రావడానికి కారణం అనుకుంటా అని వివరించారు. "చిన్నప్పటి నుంచి నేను డాన్స్ లు చేయడం అనేది నాకు ఎక్స్ ట్రా క్వాలిఫికేషన్ అయ్యింది. కొరియోగ్రాఫర్స్ వల్ల కూడా నా డాన్స్ లకు ప్రత్యేకత వచ్చింది. నటనకు అవార్డ్స్ వస్తాయి... కానీ ఈ రకంగా నా డాన్స్ లకు కూడా రికార్డు, అవార్డు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఈ విజయంలో నా దర్శకనిర్మాతలు అభిమానుల పాత్ర మరువలేనిది" అని వివరించారు.




## చిరంజీవి గిన్నిస్ రికార్డుపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి స్పందన

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి అత్యధిక డ్యాన్స్ మూవ్ మెంట్స్ తో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం తెలిసిందే. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ కెరీర్ లో చిరంజీవి 156 సినిమాల్లో నటించారు. 537 పాటల్లో 24 వేల డ్యాన్స్ స్టెప్పులతో గిన్నిస్ బుక్ రికార్డు నమోదు చేశారు. ఇవాళ హైదరాబాదులో ఆయనకు గిన్నిస్ బుక్ వారు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. దీనిపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి స్పందించారు. "మెగాస్టార్, పద్మవిభూషణ్ చిరంజీవి గారికి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు. నటుడిగా, డ్యాన్సర్ గా భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన సినీ తారగా చిరంజీవిని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు గుర్తించడం హర్షణీయం. తన ప్రతిభ, కళతో తెలుగు సినిమాకు అసమాన సేవలు అందించారు. ఇది చిరంజీవి కీర్తికిరీటంలో మరో కలికితురాయి మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేస్తుంది" అని ఏపీ సీఎం చంద్రబాబు వివరించారు. ప్రముఖ సినీ నటుడు శ్రీ కొణిదెల చిరంజీవి గారికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కడం తెలుగు వారు గర్వించదగిన విషయం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంలో వారికి నా అభినందనలు అంటూ ట్వీట్ చేశారు.

## చిరంజీవి గారిది అద్భుతమైన ప్రస్థానం: కేటీఆర్

మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తొలి సినిమాతో అరంగేట్రం చేయడం నుంచి, అగ్రగామిగా నిలవడం వరకు చిరంజీవి గారిది ఎంత అద్భుతమైన ప్రస్థానం! అని అభివర్ణించారు. "సరిగ్గా ఇదే రోజున (సెప్టెంబరు 22) 1978లో చిరంజీవి గారు చిత్రసీమలో తనదైన ముద్ర వేశారు. ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఫలప్రదమైన హీరోగా ఆయన అసమాన ఘనతలను గుర్తించిన ప్రపంచం గిన్నిస్ బుక్ రికార్డుతో వేడుకగా జరుపుకుంటోంది. 156 సినిమాలు, 537 పాటలు, 24000 డ్యాన్స్ మూవ్ మెంట్స్, లెక్కలేనన్ని స్మృతులు... చిరంజీవి గారూ మీరు ఇప్పటికీ కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సినిమా కళకు సరైన నిర్వచనంలా, అనేక తరాల వారిని సమ్మోహనంలో ముంచెత్తుతూ తెలుగు సినిమాకు గర్వకారణంలా నిలుస్తున్న మీకు శుభాభినందనలు" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## లెజెండ్ కు సెల్యూట్ చేస్తున్నాం: బీఆర్ఎస్ పార్టీ

చిరంజీవి గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకోవడం పట్ల బీఆర్ఎస్ పార్టీ స్పందించింది. లెజెండ్ సెల్యూట్ చేస్తున్నామని ఓ ప్రకటనలో తెలిపింది. "చిరంజీవి గారూ... గిన్నిస్ బుక్ రికార్డు స్థాపించిన మీకు అభినందనలు... 46 ఏళ్ల కెరీర్, 156 సినిమాలు, 537 పాటలు, 24000 డ్యాన్స్ స్టెప్పులు... అద్భుతమైన ఘనత... తెలుగు సినిమా గర్వించదగిన క్షణాలు" అంటూ బీఆర్ఎస్ పార్టీ ట్వీట్ చేసింది.

## 'మన ఎమ్మెల్యేలు బాధ్యతతో మెలగాలి
# అవినీతికి దూరంగా ఉండాలి...

కాంగ్రెస్ నేతలు పని చేయట్లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. తాజాగా ఆ అంశాన్ని సీఎం రేవంత్ ప్రస్తావించటం గమనార్హం. "ప్రతిపక్షాల విమర్శల్ని తిప్పి కొట్టేందుకు సన్నద్ధంగా ఉండాలి. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి పదవులువస్తాయి. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన 36 మందికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చాం. అధికారం కోల్పోయిన ప్రతిపక్షం అసహనంతో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోంది. పార్టీ నేతలు వాటిని తిప్పి కొట్టాలి. ఇంచార్జి మంత్రులు వారానికి రెండుసార్లు తమకు కేటాయించిన జిల్లాల్లో పర్యటించాలి. వచ్చే ఎన్నికల్లో నాలుగోసారి గెలిచి అధికారంలోకి వచ్చేందుకు జమిలి ఎన్నికల్ని మోడీ తీసుకొస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలి" అంటూ హెచ్చరించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకుతాను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదన్న ముఖ్యమంత్రి.. ప్రభుత్వం చేపడుతున్న కొత్త కార్యక్రమాల్ని ప్రజల్లోకి ఎమ్మెల్యేలు తీసుకెళ్లాలన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా 27 రోజుల్లో రూ.18వేల కోట్ల మేరకు రైతుల రుణాల్ని మాఫీ చేశామన్న రేవంత్.. "ప్రభుత్వానికి ప్రతి నెలా 18వేల కోట్ల ఆదాయం వస్తోంది.ఇందులో జీతభతయాలు.. అప్పుల వాయిదాలు.. వడ్డీలకే రూ.12వేలకోట్లు పోతున్నాయి. మిగిలిన రూ.6వేల కోట్లతోనే సర్దుబాటు చేసుకుంటూ వస్తున్నాం. దుబారా ఖర్చులు పూర్తిగా తగ్గించాం" అంటూ తమ ప్రభుత్వం చేస్తున్న కసరత్తును చెప్పుకొచ్చారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మహేశ బాబు

మొదటి పేజి తరువాయి



రూపొందనున్న చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ చిత్రంలో మహేశ్ ఎలా కనిపించబోతున్నాడనే విషయంపై అభిమానుల్లో కాస్త ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఘట్టమనేని హీరో కూడా ప్రస్తుతం అదే మేకోవర్‌లో వున్నాడు. అడ్వెంచరస్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ఇండియానా జోన్స్ నేపథ్యంలో వుంటుందని ఇటీవల రాజమౌళి తండ్రి, రచయిత విజయేంద్రప్రసాద్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రంలో మహేశ్ లుక్‌పై రకరకాల వార్తలు ప్రచారంలో వున్నాయి. అయితే మహేశ్ తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వరద బాధితుల కోసం రూ. 50 లక్షలు, ఏఎంబీ సినిమాస్ తరపున మరో రూ. 10 లక్షల విరాళం అందజేశారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసంలో ఆయనను కలిసి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ తో పాటు ఆయన సతీమణి నమ్రత కూడా వున్నారు. మహేశ్, రేవంత్ రెడ్డిని కలిసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలో లాంగ్ హెయిర్, గడ్డం, వైట్ ఫుల్‌హ్యాండ్ టీషర్ట్‌లో కనిపిస్తున్న మహేశ్ బాబును చూసి ఆయన అభిమానులు పండగ చేసుకుంటున్నారు. తమ హీరో రాజమౌళి సినిమాలో ఇదే లుక్‌లో కనిపించబోతున్నాడని చర్చించుకుంటున్నారు.

# బతుకమ్మ పండుగ.. విశేషాలు..!

### పువ్వులనే దైవాలుగా పూజించే పండుగ.. మన బతుకమ్మ పండుగ.. విశేషాలు..!



హైదరాబాద్: దేవుళ్లను పువ్వులతో పూజించడం సహజం. కానీ పువ్వులనే దేవుళ్లుగా కొలిచే పండుగ ఒకటి ఉంది. అదే మన తెలంగాణ బతుకమ్మ పండుగ. ఇలా పువ్వులను పూజించే సంస్కృతి బహుషా ప్రపంచంలో ఎక్కడా ఉండకపోవచ్చు. మరికొద్ది రోజుల్లో తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ ఉద్యమ కాలంలో పాటకు ఎంత ప్రాధాన్యం ఉండేదో.. బతుకమ్మకు కూడా అంతే ప్రాధాన్యం ఉండేది. తెలంగాణ అస్తిత్వ పోరాట చిహ్నంగా 'బతుకమ్మ' మారిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతటి ప్రాధాన్యం కలిగిన బతుకమ్మ గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం..



ప్రతి ఏటా ఈ బతుకమ్మ పండుగ సమీపించే సమయానికి ప్రకృతి అంతా పూలవనంగా మారుతుంది. ప్రకృతిలో సేకరించిన పూలను ప్రకృతికే సమర్పించుకోవాలనే ఉద్దేశంతో బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. నిత్యనూతనమై తెలంగాణ వాకిట్లో సిరులొలికించే ప్రకృతి పండుగ బతుకమ్మను మహిళలు భక్తి పారవశ్యంతో జరుపుకోవడం ఆనవాయితీ. శీతాకాలపు తొలిరోజుల్లో వచ్చే ఈ పండుగ వేళ వర్షాలతో జలాశయాలు కళకళలాడుతుంటాయి. రకరకాల, రంగురంగుల పువ్వులు వికసించి కనువిందు చేస్తుంటాయి. గునుగుపూలు, తంగేడు పూలు ఎక్కడ చూసినా విరబూసి ఉంటాయి. బంతి, చేమంతి, నందివర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సీజన్. సోంపు పూలు, టేకు పూలు కూడా ఇదే సీజన్‌లో లభిస్తాయి. గుమ్మడి, కట్లాయి, అల్లీపూలు ఇదే సమయంలో విరబూస్తాయి. అశ్వయుజ మాసం పెత్రమాస (మహాలయ అమావాస్య, పితృ అమావాస్య) తో బతుకమ్మ వేడుకలు ఆరంభమవుతాయి. అష్టమి వరకు కొనసాగే ఈ పండుగలో కేవలం ఆచారమే కాదు.. శాస్త్రీయత కూడా దాగి ఉంది. కొత్త బట్టలు ధరించి, ఇత్తడి తాంబూలంలో గుమ్మడి ఆకులు పరిచి, వాటిమీద తంగేడు పూలు పేరుస్తారు. తర్వాత గునుగు, బంతి, చామంతి, అడవి చామంతి, ముత్యాల పువ్వు, రుద్రాక్ష, నీల గోరింట, పట్టుకుచ్చులు, కట్ల, బీర పువ్వులను బతుకమ్మలను పేర్చడంలో వినియోగిస్తారు. బతుకమ్మకు వాడే పువ్వులన్నీ ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. తంగేడు పూలు గొంతు, మూత్ర సంబంధిత సమస్యలకు ఔషధంగా పనిచేస్తాయి. గునుగు పువ్వు యాంటీ డయేరియా, యాంటీ డయాబెటిక్ లక్షణాలు కలిగి ఉంటుంది. బంతి పువ్వు క్రిమిసంహారిణి, దోమలను నివారించే శక్తికలిగి ఉంటుంది. చామంతిని కాలిన గాయాలకు, దెబ్బలకు, కంటి సంబంధిత రోగాలకు, జీర్ణానికి ఔషధంగా వాడతారు. ఇది యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు కలిగి కాలుష్య కారకాలైన బెంజిన్, అమ్మోనియా వాయువులను పీల్చుకుని గాలిని శుద్ధి చేస్తుంది. ఇలా బతుకమ్మ పేరిట వాడే ప్రతీ పువ్వుకు అనేక ఔషధ గుణాలున్నాయి. ఈ పువ్వులన్నింటినీ గోపురంలా పేర్చాక పైన గుమ్మడి పువ్వు గొడుగు పెడతారు. తమల పాకులో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి పక్కనే దీపం వెలిగిస్తారు. పసుపు శుభసూచకం. అంతేకాదు క్రిమి సంహారిణి కూడా. ఇక దీపం జ్ఞానానికి సంకేతం. అది గాలిని శుద్ధి చేస్తుంది. క్రిములను హరిస్తుంది. బతుకమ్మల్లోని పూలకున్న ఔషధగుణాలు నిమజ్జనం సందర్భంగా నీటిని శుద్ధి చేసి, నీటి ద్వారా వచ్చే రోగాలను హరిస్తాయి. తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ పండుగలో ఎన్నో విశిష్టతలు దాగి ఉన్నాయి. అడపడుచులు తమ మనోభావాలను పాటల ద్వారా వెల్లడిస్తారు. సంతోషాన్ని అడుగులు, చప్పట్ల ద్వారా ప్రదర్శిస్తారు.



స్త్రీల సౌందర్య ఆరాధనం, అలంకార నైపుణ్యం, కళాత్మక దృష్టి, బతుకమ్మను పేర్చడంలో ఉట్టిపడుతుంది. పండుగలో తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మలు పేర్చడం ద్వారా తల్లి పక్కనే పిల్ల ఉండాలనే స్త్రీమాతృ హృదయం ఎలాంటిదో అవగతమవుతుంది. త్రికోణం స్త్రీకి సంకేతం. త్రికోణం (పిరమిడ్ ఆకారం) లోని పసుపు ముద్ద సంతాన, సౌభాగ్య ప్రదాయిని అయిన గౌరీదేవికి చిహ్నమని పూర్వీకులు ఆడపడుచులకు అర్థమయ్యే రీతిలో చెబుతుంటారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ సాయంత్రం ఇంటి ముందు కానీ, వీధిలో కానీ, దేవాలయంలో కానీ, చెరువు దగ్గర కానీ, వాగు దగ్గర కానీ ఆడపడుచులంతా చేరి బతుకమ్మలను మధ్యలో పెట్టుకుని పాటలు పాడతారు. ఒకరు పాట చెబుతుంటే మిగతా మహిళలు వంతపాడుతారు.

### ఏ రోజు ఏ బతుకమ్మ..!

ఏకంగా తొమ్మిది రోజులపాటు ఈ బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయి. తొమ్మిది రోజులు జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలను 9 వేర్వేరు పేర్లతో పిలుస్తారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండోరోజు అటుకుల బతుకమ్మ, మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదోరోజు అట్ల బతుకమ్మ, ఆరోరోజు అలిగిన బతుకమ్మ, ఏడోరోజు వేప కాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్న ముద్ద బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ. ఇలా రోజుకో పేరుతో అమ్మవారిని కొలుస్తారు. ఆరో రోజున అలిగిన బతుకమ్మకు నైవేద్యం ఉండదు. కానీ మిగిలిన అన్ని రోజుల్లో రోజుకో రకం పదార్థాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు.

# ఎంపీ పోరిక బలరాం నాయక్ కి వినతిపత్రం అందజేసిన రేషన్ డీలర్లు





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): మానిఫెస్టోలో ప్రకటించినట్లు రేషన్ డీలర్ల లకు ఐదు వేల రూపాయల గౌరవవేతనం అమలు చేయాలని మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఉకే.శేఖర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. దేవ్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షురలు , బి రామా, జిల్లా కో శాఖ అధికారి బి . బాలు, డీలర్లు ఏ సంతులల్, ఎల్.చంద ర్,బి.వెంకన, సైదమ్మ హేమచందర్ ,జి .కళ్యాణ్ ,బి .బాలు , హన్మకొండ జిల్లా అధ్యక్షులు దరావత్ మోహన్ నాయక్, అనంతరం ఎంపీ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే, పౌరాసఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్తానని అన్నారు.

# మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాలు అందజేసిన

### కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్లకు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు తేదీ:23.09.2024న కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం షాలెం రాజు మన సంస్థ సిఎండి బలరాం ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాలను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో "03" మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని రానున్న కాలంలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి ఈరోజు వరకు కొత్తగూడెం ఏరియాలో 602 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఇంచార్జ్ ఎస్ ఓటు జిఎం ఎం. శ్రీ రమేష్, డీజీఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కిష్టారం ఓసి ఎం.వి. నరసింహారావు, డిజిఎం (సర్వే) ఎస్. సదానందం, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు, డివైపిఎం ఎం.శ్రావణ్ కుమార్, ఏఐటియుసి ప్రతినిధి మధు కృష్ణ, ఐఎన్టియుసి ప్రతినిధి ఎస్.కె.గౌస్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 23న బ్లాక్ డే జయప్రదం చెయ్యండి

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు-ఎండి దావూద్.

ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా జిల్లా స్టాపర్: ఏటూరునాగారం మండల కేంద్రంలో సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ మాట్లాడుతూ 2019లో వేతనాల కోడ్ ను, 2020లో ఐ ఆర్ కోడ్, ఓఎసెహెచ్ కోడ్, సామాజిక ఎ భద్రతా కోడ్ మొత్తం నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించింది. అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ - స్వదేశీ ఎ పెట్టుబడిదారులకు కట్టబెట్టింది. కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసింది. పార్లమెంట్లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాసింది. గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లు రద్దు చేయాలని



రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలోనూ వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకించినప్పటికీ బిజెపి కార్మికవర్గానికి ద్రోహం చేయడానికేనిశ్చయించుకున్నది. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడ్డాయి. కొన్ని రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తున్నారు. ఈ పూర్వ రంగంలో కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న "బ్లాక్ డే" పాటించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు, పని గంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం తదితర అనేక ప్రాథమిక హక్కులకు భంగం కల్గించే ఈ లేబర్ కోడ్లను నిరసిస్తూ కార్యక్రమం నిర్వహించారు. దేశంలో అవలంభించిన ఆర్థిక



విధానాలు, వ్యూహాత్మక అమ్మకాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నేషనల్ మానిటైజేషన్ పైప్లాన్ వంటి అనేక చర్యలతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపడుతున్నాయి. ప్రభుత్వరంగాన్ని ఆధారం చేసుకొని విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థలు లక్షల కోట్ల రూపాయలు లాభాలను ఆర్జిస్తున్నాయి. భారతదేశ స్వావలంబనను బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచింది. ప్రభుత్వరంగం అంటే కేవలం ఆయా సంస్థల్లో పనిచేసే కార్మికుల ప్రయోజనాల కోణం మాత్రమేకాదు. ప్రభుత్వరంగం ద్వారా దేశ మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు లభ్యమవుతున్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులు, బీమా సంస్థల వల్ల కోట్లాది ప్రజల ప్రజా ధనానికి భద్రత లభిస్తున్నది. సమాజంలో అణగారిన తరగతుల హక్కులకు సామాజిక న్యాయం కొంతమేరకుకాపాడబడుతున్నది.ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి 30 ఏళ్ళలో కార్మికవర్గం 21 దేశవ్యాప్త సమ్మెలు నిర్వహించింది. గడిచిన పదేళ్ళలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాధత్తం చేస్తున్నది. నేషనల్ మానిటైజేషన్ పైప్లాన్ ప్రాజెక్ట్ 2021లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ఆస్తుల్లో కోర్ మరియు స్ట్రాటజిక్ ఆస్తులు కూడా ఉన్నాయి. వీటి పని తీరు అద్భుతంగా ఉన్నది. అయినప్పటికీ డెబ్బై ఐదేళ్ళ స్వయంకృషితో నిర్మించుకున్న ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చేసేందుకు బరితెగించింది. ప్రైవేటీకరణ అంటే ప్రభుత్వరంగాన్ని ముక్కముక్కలుగా (రిటైల్గా) అమ్మకుండా నేషనల్ మానిటైజేషన్ పైపైన్ పథకం పేరుతో ప్రభుత్వరంగాన్నే హోల్సేల్గా అమ్మేయడానికి నిర్ణయించడం అత్యంత ప్రమాదకరం. ప్రస్తుతమున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల చట్టపరమైన కనీస హక్కులను హరిస్తున్నది. వీటి వల్ల ప్రభుత్వరంగ కార్మికులు మరియు ట్రేడ్ ఎ యూనియన్ల హక్కులు కోల్పోతాయి. జీతాల పెంపుదల కోసం కార్మికులకున్న బేరసారాల ఎ హక్కులను కోల్పోయే ప్రమాదమున్నది. కొత్త ట్రేడ్ యూనియన్ల నమోదు ప్రక్రియపై తీవ్ర ఆంక్షలు విధించబడతాయి. ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రార్లకు విస్తృత అధికారాలు కల్పించబడ్డాయి. కేంద్ర లేదా రాష్ట్ర కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న ప్రస్తుత ధృవీకరణ వ్యవస్థ తొలగించబడింది. ట్రేడ్ యూనియన్ నమోదును నిర్వహించడం చాలా కష్టం. మూడు వందల కంటే తక్కువ కార్మికులు పనిచేసే పరిశ్రమలకు స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించవు. ఈ విధంగా ఆచరణలో కార్మిక చట్టాల ద్వారా లభించిన అనేక హక్కులురద్దు చేయబడతాయి. అందుచేతనే ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు ప్రభుత్వం వెంటనే ఇలాంటి ఆలోచనలు మానుకోకపోతే భవిష్యత్తులో కార్మికులు. ఉద్యోగులు. రైతులు తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా దావూద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈయొక్క కార్యక్రమంలో మంచాల రామారావు. కూనపల్లి వెంకటేశ్వర్లు. పెయ్యల కృష్ణ.లక్ష్మయ్య. వాసం పెంటయ్య. నాయని కృష్ణ. కుండాయి లింగమూర్తి. చింతా నాగేశ్వరరావు లతోపాటు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చింతోని చెలక తండ, బద్దు తండ, కొండంగుల బోడు, కోయగూడెం, బేతంపూడి, వజ్జోని గూడెం బోడు కొత్తగూడెం గ్రామాలలో ఈరోజు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది ఈ శిబిరాలలో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించటం జరిగింది ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు వ్యాధులు బారిన పడకుండా ఉండడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధుల బారిన పడకుండా వ్యాధులపై అవగాహన పెంచుకొని సాధ్యమైనంతవరకు ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా ఆరోగ్యకరంగా జీవించడంపై ప్రధానంగా ప్రజలు దృష్టి పెట్టాలని దీని కొరకు వైద్య ఆరోగ్యశాఖ వారిచ్చే సూచనలు సలహాలను పాటించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరడం జరిగింది ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లోప నివారణకు కావలసిన పోషకాహారం మరియు సుఖ ప్రసవం కావడానికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ సూపర్వైజర్లు గుజ్జ విజయ కౌసల్య సింగ్ నాగు బండి వెంకటేశ్వర్లు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, ఇంద్రజ చందన, ఏఎన్ఎంలు వీరభద్రమ్మ ,కమల నాగలక్ష్మి, రమా, కుమారి, అరుణ, కుమారి, లక్ష్మి బాయి, సుజాత, వెంకటరమణ, స్రవంతి, స్వప్న , అంగన్వాడీ, టీచర్లు ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మేనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ 'కీ'పేపర్ లో తప్పులు సవరించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి వినీతి పత్రం అందజేసిన

### తెలంగాణ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట శివశంకర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : మేనేజ్మెంట్ ట్రైని మైనింగ్ 'కీ' పేపర్ లో తప్పులు సవరించేలా మా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లండి మా విన్నపాలు పరిష్కరించండి సింగరేణిలో ట్రైని మైనింగ్ ఫలితాల 'కి'పేపర్ లో చాలా తప్పులు దొర్లినాయ్ మేము అబ్జెక్షన్స్ పెట్టినప్పటికీ పట్టించుకోకుండా ఫైనల్ ఫలితాలు ప్రకటించారు తప్పులు సరిచేసి అసలైన జవాబులకు సరియైన మార్కులు కేటాయించి నిజమైన అర్హుల జాబితా ప్రకటించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో మైనింగ్ గ్రాడ్యుయేట్స్ సింగరేణిలో ట్రైనింగ్ మైనింగ్ ఎగ్జాం రాసిన అభ్యర్థులందరూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రం రూపంలో పూర్తిగా వివరించడం జరిగింది. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావు అభ్యర్థుల సమస్యలన్నిటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మరియు మైనింగ్ గ్రాడ్యుయేట్లు సురేందర్ సంతోష్ సాయి వంశీ రాజు యశ్వంత్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల లక్ష్మయ్య నగర్ కాలనీలోని మెడికల్ క్యాంపు, డ్రైడేను పరిశీలించిన

### సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ సబ్ సెంటర్ ఆకుల లక్ష్మయ్య నగర్ కాలనీ యందు నిర్వహించిన మెడికల్ క్యాంపును మరియు డ్రైడే ను పరిశీలించి ఈ సందర్భంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని డ్రైనేజీ లను పరిశీలించి మురుగు నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని దోమలు అభివృద్ధి చెందకుండా తిమోపస్ చల్లించడం జరిగింది. ప్రజలకు ఆరోగ్య విద్య బోధించి శుభ్రంగా ఉండేలా చూడాలని, అలాగే 42 మందిని పరీక్షించి మందులు ఉచితంగా అందజేయడం జరిగింది. అలాగే 2 రక్తపూతలు తీసి టీ-హబ్ కి పంపించడం జరిగింది. అలాగే బోదకాలు వలన బాధపడే వారిని ఏరియా ఆసుపత్రికి పంపించాలని అలాగే ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ కి అప్లై చేయాలని, మరియు గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి వంట గదిని పరసాల పరిశుభ్రతను పరిశీలించి బాగా వండిన ఆహార పదార్థాలను పిల్లలకి అందించాలని అలాగే వాష్రూమ్లను శుభ్రపరచాలని సంబంధిత డిప్యూటీ వార్డెన్ కు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి.దీపిక, ఏ ఏ ఎన్ ఎం అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్, ఆశ నాగలక్ష్మి, సి హెచ్ ఓ రవీందర్, డిపిఎంఓ బాల్య, డిప్యూటీ వార్డెన్ వీరులాల్ ఏఎన్ఎం స్వర్ణ, ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సమ్మయ్య తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించిన కొత్తగూడెం క్రీడాకారులను అభినందించిన

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఈనెల సెప్టెంబర్ కొడుకు 19 నుండి 20 వరకు జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న కొత్తగూడెం క్రీడాకారులు 4 బంగారు పతకాలు సాధించారు, పతకాలు సాధించిన క్రీడాకారులను కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు పతకాలతో సత్కరించారు. ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ జాతీయస్థాయిలో కూడా మన జిల్లాకు మంచి పేరు తేవాలని అభినందనలు తెలియజేశారు, కొత్తగూడెం కి చెందిన ఏ. వందన డిస్కస్ త్రో, మరియు హెపటాదిలిన్ లో రెండు బంగారు పథకాలు, సిహెచ్.వేదశ్రీ కిడ్స్ జావలింగ్ త్రో లో మరియు ట్రయాత్లను లో రెండు బంగారు పతకాలు, జే.దీక్షిత్ షాట్ పుట్ లో బంగారు పతకాలు సాధించడం జరిగింది, పతకాలు సాధించిన క్రీడాకారులను, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ కె. సారంగపాణి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ కె.మహిధర్ చుంచుపల్లి మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జాతీయ క్రీడాకారులు చుంచుపల్లి మండలం సిపిఐ కౌన్సిల్ సభ్యుడు ఎండి. బాబ్జి కొత్తగూడెం అథ్లెటిక్స్ కోచ్ దుంపల మల్లికార్జునరావు, సుష్మ భాయ్, జాతీయ క్రీడాకారులు వంశీ,మాన్విత క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

# పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు పున ప్రారభం

### ములుగు జిల్లా ప్రజలు సేవలు వినియోగించుకోగలరు..

### హన్మకొండ పోస్టల్ సూపర్డెంట్ హనుమంత్.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా పోస్ట్ ఆఫీస్ లో ఆధార్సేవలు పున ప్రారంభించినట్టు ములుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ దయానంద్ తెలియచేసారు. ఈ కార్యక్రమం ను హన్మకొండ పోస్టల్ సూపర్డెంట్ హనుమంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ హనుమంత్ మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలు కొత్త ఆధార్ కార్డు, ఆధార్ కార్డు లో అడ్రెస్స్ తప్పులు సరిచేయుట, బయోమెట్రిక్ సరిచేయుట, మొదలగు సేవలు అందుబాటులో ఉన్నాయి కావున ములుగు జిల్లా ప్రజలు ఈ సదుపాయం వినియోగించుకోవాలని సూచిచ్చారు. ఈ కార్యక్రమం లో సబ్ పోస్ట్ మాస్టర్ ప్రశాంత్, సారయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి డబుల్ బెడ్రూం లు మంజూరు చెయ్యాలి

ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి వివక్షత చూపకుండా, అక్రిడేషన్తో సబంధం లేకుండా ఇండ్ల జాగలు లేదా ఇండ్లు ఇవ్వాలనే ప్రధాన లక్ష్యంతోపాటు ఇతర సంక్షేమ పథకాల అమలు చేయడంతోపాటు అక్రమ కేసులను బనాయించరాదనే ఉద్దేశంతో డీజేఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట పట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అన్ని జిల్లా కేంద్రాలు,మండలకేంద్రాల్లో పాదయాత్రలు, వినతిపత్రాలుఅందించే కార్యక్రమాన్ని ముమ్మరంచేయండి. ఇందుకుగాను కింది డీజేఎఫ్ తీర్మాన కాపీని ప్రింట్ తీసుకుని ఎవరి పరిధిలోవారుఅధికారులకు,నేతలకు వినతి పత్రాలు అందించవల్సిందిగా జాతీయ కమిటీ సూచన మేరకు రాష్ట్రకమిటీ ఆదేశం.మిత్రులంతా ఈ విషయంలో పట్టువదలకుండా పోరుబాట పట్టాల్సిందిగా పేరుపేరునా ప్రతీ సభ్యుడికి మనవి చేసుకుంటున్నాం.

# రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడి సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(రామప్ప)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్:సోమవారం వెంకటపూర్ మండలంలోని రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, గొల్లాల గుడిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు అభివృద్ధి పనులలో వేగం పెంచి , ఏరియా మ్యాపింగ్ సర్వే చేసి, బౌండ్రి పిల్లర్ ఫిక్స్ చేయాలని, కెనాల్ కు సంబంధించిన ఏరియా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ రామప్ప ఉపాలయాల్లో ఒక టైన గొల్లాల గుడిని సందర్శించి గుడి పైకప్పు, దెబ్బతిన్న శిఖరం, పైకప్పులో విక సించే తామరపువ్వు గుర్తుతో ఉన్న పూర్తిగా ధ్వంసం అయినా శిల్పం ను పర్శిలించారు. దేవాలయం పూర్తి వివరాలు పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయములో ధ్వంసమైన శిల్పం, పువ్వు అన్ని డాక్యుమెంట్ చేయాలని, రాత్రి కాపలదారుని ఏర్పాటు చేయాలని పురావస్తు శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ అధికారి మల్లేశం, ఇర్రిగేషన్ డి ఈ రవీందర్, తహసిల్దార్ సదానందం, ఎంపి డి ఓ రాజు, ఆర్ ఐ, పంచాయితి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కి పీసా కమిటీ లు కృషి చేయాలి

### ఏపీవో జనరల్ కనక భీమ్ రావు.



ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరునాగారం : భారత రాజ్యాంగం 5 వ షెడ్యూల్ లోని ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కి పీసా కమిటీ లు కృషి చేయాలనీ ఐటీడీఏ ఏటూరునాగారం ఏపీవో జనరల్ కనక భీమ్ రావు కోరారు. సోమవారం రోజున ఐటీడీఏ సమావేశపు మందిరం లో పీసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనసంప్రదాయాల బద్దంగా గ్రామ సభలు నిర్వహించుకొనే అధికారం పీసా కమిటీ లకు ఉందన్నారు. గ్రామ సభ తీర్మాణాలను అమలు చేసే భాద్యత 29 ప్రభుత్వ శాఖల అధికారులకు ఉందన్నారు. కుల ఆచార సంప్రదాయాలను, హక్కులను, చట్టాలనుమరియురక్షించుకునే అవకాశం పీసా గ్రామ సభలకు ఉందన్నారు. పీవో ఉత్తర్వులును అనుసరించి ఏజెన్సీ లో అధికారులు పనిచేయాలన్నారు. అందరు కలిసి కట్టుగా పనిచేసి గిరిజన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆరో ఓ ఎఫ్ ఆర్ డిటి వెంకన్న, పీసా కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాల రావు, కార్యదర్శి వజ్జ రాజు, జిల్లా కమిటీ సభ్యులు, మండల భాద్యులు ఇర్ప రాజు, ఇండ్ల సమ్మయ్య, జోగ నరేంద్ర, పాయం రాకేష్, ఆలం రవి, అల్లేమ్ నవీన్, రంజిత్ కుమార్, 112 గ్రామ పంచాయతీ ల మొబిలైజర్లు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ కృషి వల్లనే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్!!



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలోని సింగరేణి కాలనీ. ఏఐటీయూసీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. సిహెచ్ శివయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్. జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ పాల్గొని



మాట్లాడుతూ. ఏఐటీయూసీ కృషి ఫలితంగానే లాభాల బోనస్ సింగరేణి కార్మికులకు. కాంట్రాక్ట్ కార్మికులకు. లాభాల వాటా ఒప్పందం ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కృషి ఫలితమేనని తెలిపారు. ఈ మేరకు సోమవారం సింగరేణి కాలనీలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 2023. 2024 సంవత్సరానికి గాను కంపెనీకి వచ్చిన లాభాల వాటా నుండి పర్మనెంట్ కార్మికులకు 33 శాతం లాభాల వాటను యజమాన్యం ప్రకటించినది తెలిపారు. అనేక సంవత్సరాలుగా కార్మికులు చేస్తున్న పోరాట ఫలితంగా ప్రస్తుత కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు సారథ్యంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కృషితో ఫలితంగానే సాధించినాము. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సుమారుగా 30 వేల పైన ఉన్నారు. ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున ఎన్నికల్లో ఇచ్చిన హామీని సాధించామని అన్నారు. జీవో నెంబర్ 22ను కూడా అమ లు చేసి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల చిత్తశుద్ధిని ప్రభుత్వం చాటుకోవాలని భవిష్యత్తులో కూడా కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా ఉండి వేతనాలు పెంచుకో వడంలో పాటు అనేక హక్కుల సాధించుకోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జాటోత్ భోజ్య సూర్య సోమయ్యరవి భద్రయ్య. బాబు శివ. జ్యోతి మౌనిక శారద కౌసల్య ఎర్రమ్మ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ నాయకులకు నామినేట్ పోస్టులలో తీవ్ర అన్యాయం జరిగింది



మల్లపూర్(గౌతమ్ న్యూస్): కోరుట్ల కాంసెన్సీ యువజన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పల్లె శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ కోరుట్ల కాంసెన్సీలో కాంగ్రెస్ పార్టీ లో ఉన్న ముదిరాజ్ నాయకులకు మార్కెట్ కమిటీలలో కనీస గౌరవం ఇవ్వలేదు కాంసెన్సీలో నాలుగు మార్కెట్ కమిటీలలో ఒక్క చైర్మన్ వైస్ చైర్మన్ కూడా ముదిరాజు కులస్తులకు ఇవ్వలేదు అలాగే కనీసం డైరెక్టర్ పోస్టులు కూడా ఇవ్వలేదు ఇంత అవమానమా కాంసెన్సీలో ఇబ్రహీంపట్నం మండలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోస్ట్ కూడా ఇవ్వలేదు మల్లాపూర్ లో కూడా అదే పరిస్థితి కోరుట్ల అదే పరిస్థితి నెలకొంది ముదిరాజ్ నాయకులను ఇలా అవమానపరచడం బాధాకరం ఆత్మగౌరవంతో బతికే ముదిరాజులు నామినేట్ పోస్టులకు పనికిరారా దీనిపై ఆలోచన జరగాలి చర్చ జరగాలి ముదిరాజ్ సమాజం ఆలోచించాలి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆలోచన చేయాలి అని తెలిపారు

## ఏకలవ్య మోడల్ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ పోరిక బలరాం నాయక్





బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల నామాలపాడు వద్ద ఉన్నటువంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. అనంతరం నేరుగా విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఆహారం అందించాలని ప్రిన్సిపాల్, సిబ్బందికి సూచించారు. వారి వెంట బయ్యారం పాక్స్ డైరెక్టర్ సీతారాం రెడ్డి,మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పోలెబోయిన వెంకటేశ్వర్లు,బొగ్గరపు నాగేశ్వరరావు,చాట్ల వెంకన్న,సంపత్,గోపాల్, ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ధనరాజ్, కబడ్డీ కోచ్ అనిల్ కుమార్, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం (ములుగు) (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిసత్వరమేపరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ





మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూపరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ - 34 పెన్షన్లు - 6 ఇందిరమ్మ ఇళ్ల - 2 రుణాలు మంజూరు -6 ఇతర శాఖలకు సంబంధించినవి - 25 మొత్తం 73 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గలకారణాలు,పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణిని, సి పి ఓ



ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ జిల్లా అధ్యక్షులు జక్కం కొండలరావు, ప్రధాన కార్యదర్శి మెంతిని కొండలరావు ఎన్నిక

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం కొత్తగూడెంలో ఆదివారం జరిగింది. జక్కం కొండలరావు అధ్యక్షతన జరిగిన జనరల్ కౌన్సిల్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర





అధ్యక్షులు కామ్రేడ్ పి.వేణు ప్రధాన వక్తగా హాజర్కె ప్రసంగించారు. జనరల్ కౌన్సిల్ చేసిన తీర్మాణాల ను ప్రధాన కార్యదర్శి మెంతిని. కొండలరావు పత్రికలకు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని ఎన్నిక చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా జక్కం కొండలరావు( భూర్గంపాడు ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెంతిని కొండలరావు( టేకులపల్లి) ఉపాధ్యక్షులుగా బి.నర్సింగ్,(టేకులపల్లి)సహాయ కార్యదర్శి గా వి.సురేష్ కుమార్ (కొత్తగూ డెం)కోశాధికారిగా జోగి సుజాత( పాల్వంచ)ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. వీరితోపాటు 6 మంది సభ్యులను బి.లాలు(ఇల్లందు) లింబా(టేకులపల్లి)కల్పనా(లక్ష్మీదేవి పల్లి)సంధ్య (అశ్వాపురం) మడివి సంధ్య(పాల్వంచ) రవిలను జనరల్ కౌన్సిల్లో ఎన్నిక చేయడం జరిగింది.

### తీర్మాణాలు.

1)ప్రజా కళాకారులపై ప్రభుత్వ నిర్బంధం, అక్రమ కేసులను ఎత్తివేయాలి. 2)ప్రజా ఉద్యమ ఉద్యమకారు లపై అక్రమ కేసులను మానుకో వాలి. 3)సినిమారంగంలో మహిళలు, ఆదివాసి,మైనారిటీ దళితుల ఎడల అభ్యంతరకరమైన చిత్రీకరణలను సెన్సార్ చేయాలి. 4)సినిమాల్లో అర్ధనగ్న అంగాంగ ప్రదర్శనలను నిలిపివేయాలి. 5)ఆదివాసులు తమ మనుగడకై సాగిస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేయడం జరిగింది. 6)స్త్రీలపై లైంగిక దాడులను అరికట్టాలని,సెక్స్ సాహిత్యం, అసభ్యకర దృశ్యాలను బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తూ. 7)ప్రజల సంస్కృతి,కళలను పరిరక్షించాలి.సామ్రాజ్యవాద విష సంస్కృతికి డివ్యతిరేకంగా పోరాడు దాం. తీర్మానం చేయడం జరిగింది

## సంపూర్ణ పోషకాహారం పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం (ములుగు) సెప్టెంబర్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:(గౌతమ్ న్యూస్): తల్లి, బిడ్డలకు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్. అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో పిల్లల పెరుగుదల పర్యవేక్షణ లో భాగంగా జిల్లా స్థాయి లో పర్యవేక్షణ తో కూడిన అనుబంధ పోషకహారం పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ లకు సంయుక్తంగా శిక్షణ






కార్యక్రమం నకు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని పోషణ లోపంతో ఉన్న పిల్లలు సాం,మామ్ ను నిరంతరం పర్యవేక్షణచేయాలనీసూచించారు. వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా మహిళా అభివృద్ధి శాఖ లు, రెండు శాఖలు కలిసికట్టుగా పనిచేసి (0 5)ఐదు సంవత్సరాలు పిల్లల అతి తీవ్ర మరియు తీవ్ర పోషకాహార లోపం మరియు బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారి ఆరోగ్యాన్ని పెంపొందించాలని రెండు శాఖల అధికారులకు ఆదేశించారు. పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి పోషకాహారం పై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి స్టేట్ న్యూట్రిషన్ కన్సల్టెంట్ నరసింహ రావు పిల్లల పెరుగుదల పర్యవేక్షణ లో భాగంగా పోశాకాహార లోపంతో ఉన్న పిల్లల ను గుర్తించి వారిని ఏఎసెప్పి కార్యక్రమం లో భాగం చేసి వారికి అందించాల్సిన పోషకాహర చికిత్స నువివరించారు. (0బి5) ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల మరియు తీవ్రలోప పోషణ మరియు బరువు తక్కువ ఉన్న పిల్లల ఎదుగుదలకు పోషణ ఒక అడ్డంకిగా మారుతుందని, పిల్లలలో పోషకాహార లోపం రూపాన్ని ,రూపుమాపడానికి లేదా తగ్గించడానికి వివిధ అనుబంధ పోషక ఆహార కార్యక్రమాలురూపొందించబడుతున్నాయని తెలుపుతూ, పిల్లలలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా వయసు ఆధారిత ఎదుగుదలకు సంబంధించిన అభివృద్ధి పెంపొందించడం కొరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్తంగా ఒక సమగ్రమైన కార్యాచరణను గ్రామ పరిధిలో తయారు చేయడానికే, పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకార కార్యక్రమం రూపొందించారని తెలిపారు. అంగన్వాడి కేంద్రం వారిగా గుర్తించబడిన సామ్ పిల్లల జాబితాను రూపొందించి, ఆ పిల్లలకు ఆకలి పరీక్ష ,ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ప్రత్యేకమైన ఆహారం అనగా బాలమృతం ప్లస్ ఇవ్వడం జరిగిందని ఈ ప్రక్రియ మంచి ఫలితాలు వచ్చాయని ఈ ట్రైనింగ్ లో తెలిపారు. పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించడం, వారిని బరువు తక్కువగా వర్గీకరించడం , ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అలాగే వారికి హెల్త్ సప్లమెంటరీ అనుబంధ పోషకాహారం ఇవ్వడం, పిల్లలు ఎవరికైనా న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ కు, అవసరమైతే రిఫర్ చేయడం అలాగే అటువంటి పిల్లలకు ఆరు నెలల వరకు ఫాలో అప్, చేయడం మొదలగు విషయాల పైన ఈ ట్రైనింగ్ లో వివరించడం జరిగింది. పల్లె బస్తి దవఖానలో జరిగేవి. ఎచ్ .ఎస్ .ఎన్. డి కార్యక్రమం కోసం మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం అలాగే అట్టి కార్యక్రమానికి మండల వైద్యాధికారి పాల్గొనేలా కోఆర్డినేట్ చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు కోఆర్డినేట్ చేసుకొని పిల్లల గ్రోత్ మానిటరింగ్ కొరకు పిల్లల జాబితాను తయారు చేసుకోవాలని అలాగే ఆరోగ్య తనిఖీలు, రిఫర్ వారి జాబితాను తయారు చేయాలని అటు తరువాత డిశ్చార్జ్ అయిన పిల్లలను ఆరు నెలల వరకు ఫాలో అప్ చేయడానికి హెల్త్ సూపర్వైజర్లు తగిన మద్దతు అందించాలని తెలిపారు. అతి తీవ్రత మరియు తీవ్రలోప పోషణ మరియు బరువు తక్కువగా ఉన్న పిల్లల జాబితాను న్యూట్రిషన్ మరియు హెల్త్ ట్రాకింగ్ సిస్టం నందు డేటాని నమోదు చేయాలని అట్టీ వారిపై రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో రెగ్యులర్ గా రివ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఇంచార్జి డిడబ్లుఓ శిరీష,డిఎం హెచ్ఓ అప్పయ్య,డిప్యూటీ డిఎం హెచ్ఓ విపిన్,సిడిపిఓలు లు ప్రేమలత, ముత్తమ్మ,మెడికల్ ఆఫీసర్లు, మరియు పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి వైపు యువత మొగు చూపు!!

### బిజెపి సభ్యత్వానికి యువత ఆకర్షణ!!

### బీజేవైఎం మండల అధ్యక్షుడు అమ్మపల్లి మల్లేష్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమం పెద్దకొత్తపల్లి మండలంలో విస్తృతంగా కొనసాగుతుందని బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు అమ్మపల్లి మల్లేష్ అన్నారు, భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కొనసాగుతున్న ఆన్లైన్ బిజెపి సభ్యత్వానికి యువత ఆకర్షిస్తున్నారని, ఎక్కడ చూసినా యువత బిజెపిలో సభ్యత్వం చేసుకుంటూ పార్టీ కోసం ఎల్లవేళల కృషి చేస్తామని హామీ ఇస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని పరిపాలనను ఈ దేశ ప్రజలు బలంగా బలపరుస్తూ అధికారంలోకి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు, రాష్ట్రంలో కూడా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలంగా పుంజుకొని ఓటు బ్యాంకును సాధించిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు, బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొల్లాపూర్ అసెంబ్లీ బిజెపి ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు నాయకత్వంలో కొల్లాపూర్ నియోజక వర్గంలో సభ్యత్వ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని మల్లేష్ ఈ సందర్భంగా



తెలిపారు, ఇప్పటికే యువత, మహిళలు, రైతులు పెద్ద ఎత్తున పార్టీకి నీరాజనం పలుకుతూ సభ్యత్వం తీసుకుంటున్నారని ఆయన అన్నారు, స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకొని పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరిని ఆయన ధన్యవాదాలు తెలిపారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బీజేవైఎం యువత ప్రధాన పాత్ర పోషించగా తప్పదని ఆయన సందర్భంగా అన్నారు, అంతేకాక గత అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కల్వకోల్ గ్రామంలో బిజెపి పార్టీకి భారీ మెజార్టీ ప్రజలు కట్టబెట్టిన సంగతి గుర్తు చేశారు, అసెంబ్లీ ఎన్నికల్లో 150 ఓట్లకు పైచిలుకు మెజార్టీ సాధించిన బిజెపి పార్లమెంట్ ఎన్నికలు ఆ మెజార్టీని మరింత రెట్టింపు చేస్తూ 345 ఓట్ల పైచిలుకు మెజార్టీ సాధించిందని మల్లేష్ ఈ సందర్భంగా తెలిపారు, కల్వకోల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీకి తిరుగులేని మెజార్టీ కట్టబెట్టిన ప్రజలకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఎల్లవేళలా బిజెపి వైపు ఉన్న కల్వకోల్ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వాళ్లకు అండదండలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు,

## అభాగ్యులకు సాయమందించడం అభినందనీయం

**లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం...**

**రోగులకు భోజన ప్లేట్లు, పండ్లు పంపిణీ.**

**ప్రభుత్వ ఆసుపత్రి ఆలన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు**





మహబూబాబాద్ **(గౌతమ్ న్యూస్):** అభాగ్యులకు సాయమందించడం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత నిందిస్తూ 12 సంవత్సరాలుగా సామాజిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని డాక్టర్ నాగేశ్వరరావు అన్నారు. ట్రస్ట్ 12వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వ్యవస్థాపకులు దరంసోత్ నారాయణ సింగ్ ఆసుపత్రిలో ఆలన రోగులకు భోజన ప్లేట్లు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 12 సంవత్సరాల నుండి అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి కృషి చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆలన





ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ అనిత మెడికల్ ఆఫీసర్, డాక్టర్ కందుల నాగరాజు, లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దరంసోత్ నారాయణ సింగ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు, సీనియర్ జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు, గాదె రుక్మారెడ్డి హైస్కూల్ కరస్పాండెంట్ కమ్మగాని కృష్ణమూర్తి, సంగీత దర్శకులు చుక్క శ్రీనివాస్, జీ సూర్య కిరణ్, భూక్యా రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శీనన్నను జిల్లా కలెక్టర్ ని కలిసిన ప్రేమ్ లాల్!!



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలం లోని ఏకలవ్య మోడల్ స్కూల్ లో టీ జి టీ హిందీ టీచర్ గా పనిచేస్తుండగా తన ప్లేస్ లో వేరే టీచర్ ని నియమించి తనను అన్యాయంగా తొలగించారని ఇటీవల విలేకరుల సమావేశం లో ఆవేదన వ్యక్తం చేసిన బాధిత దివ్యాంగుడు వాంకుడోత్ ప్రేమ్ లాల్ సోమవారం తొలుత కలెక్టరేట్ కి వెళ్ళాడు. కలెక్టర్ మంత్రి కార్యక్రమం లో ఉండటం తో కలెక్టరేట్ లో సంబంధిత అధికారికి వినతి పత్రాన్ని అందచేసినట్లు ప్రేమ్ లాల్ తెలిపాడు. ఆ తరువాత ఇల్లందు లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందచేసి తన గోడు చెప్పుకున్నాడు. తనకు జీవనాధారమైన హిందీ టీచర్ ఉద్యోగం లేకపోవడం తో భార్య, ఇద్దరు పిల్ల పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసాడు. ఉద్యోగం ఎవరు తొలగించారు అని పొంగులేటి బాధితుడిని అడగ్గా భద్రాచలం ఐ టీ డీ ఏ పీ ఓ అని చెప్పడం తో అక్కడే ఉన్న పీఓని పిలిచి ప్రేమ్ లాల్ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని పొంగులేటి సూచించారు. అన్ని సర్టిఫికెట్ లు తీసుకుని భద్రాచలం రావాలని పీ ఓ ప్రేమ లాల్ కు తెలియజేశారు.

## సోషల్ మీడియాలో విద్వేష పూరితో పోస్టులు పెడితే కఠిన చర్యలు

**శాంతిభద్రతలకు , విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు,**

**సిఐ రవికుమార్ ఎస్సై తిరుపతి.**



బయ్యారం**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో స్తానిక పోలీస్ స్టేషన్లో మండల వాట్సప్ గ్రూపుల్లో అడ్మిన్ నిర్వహన చేస్థున్న వారికి ఎస్ఐ తిరుపతి అద్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ చేతిలో మొబైల్ ఉందిగా మనం ఇష్టం వచ్చిన రీతిలో వాట్సప్,ఫేస్ బుక్ ,ఇన్ స్టాగ్రామ్ లలో ఆదారాలు లేని,నిరాధార ,రెచ్చ గొట్టే ,వ్యక్తి, మతం,కులం ,ప్రజాప్రతినిధుల పై పోస్టులు పెట్ట వద్దని తెలిపారు.ఎవరైనా విద్వేషా పూరిత పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బయ్యారం మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.



## గొడవలు జరిగినప్పుడు మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి

**మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట: మండలం లోని గోమారం గ్రామంలో తేదీ: 22.09.2024 నాడు రాత్రి జరిగిన భగత్ సింగ్ అసోసియేషన్ వారి వినాయక నిమజ్జన కార్యక్రమంలో గ్రామంలోగల నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి నివాస ప్రాంతం వద్ద టపాకాయలు కాల్చగా.. ఇంట్లో నుండి కొందరు వ్యక్తులు వచ్చి ఇక్కడ టపాకాయలు కాల్చవద్దు అనగా.. భగత్ సింగ్ అసోసియేషన్ వినాయక నిమజ్జన యాత్ర చేయుచున్నవారు గొడవపడి దాడి చేసి కొట్టినారని సునిత రెడ్డి వర్గీయులు ధరఖాస్తు ఇవ్వగా.. కేసు నమోదు చేసి విచారణ చేపట్టి తదుపరి బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. అన్నారు. ప్రజలు ఎవరు కూడా చట్టాన్నితమ చేతుల్లోకి తీసుకోవద్దని ఏవైనా గొడవలు జరిగినప్పుడు సంయమనం పాటించాలని డయల్ 100కి కానీ దగ్గరలోని పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు.

## దారి దోపిడీ కి పాల్పడ్డ ముగ్గురు అరెస్ట్..



మెట్ పల్లి**(గౌతమ్ న్యూస్):** ఇబ్రహీంపట్నం మండలం బండ లింగాపూర్ వద్ద ఈ నెల 21న రాత్రి 11:40 గంటల సమయంలో ఆర్మూర్ వైపు నుండి మొక్కల లోడుతో ఉన్న ఐచర్ వ్యాన్ డ్రైవర్ సుధాగోని గంగాధర్ గౌడ్ పై దాడి చేసి రూ 5000 దోపిడీ చేసిన ముగ్గురు నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో నిందితులను అరెస్ట్ చూపి వివరాలు వెల్లడించారు. మేడిపల్లికి చెందిన ఏనుగు వంశీ, మెట్పల్లికి చెందిన బైండ్ల వేణు, బండలింగాపూర్ కు చెందిన కైరా వెంకటేష్ అలియాస్ రవి గౌడ్ లు బాధితుని వద్ద సెల్ ఫోన్, రూ 5000 లాక్కొని ఎవరికైనా చెపితే చంపుతామని బెదిరించారన్నారు. వారి వద్ద గల పల్సర్ బైక్ కవర్లో 200 గ్రాములు గంజాయి ప్యాకెట్ స్వాధీన పరచుకొని బైకు, డబ్బులను, సెల్ఫోన్లను గంజాయిని స్వాదీనం చేసుకున్నామన్నారు. నేరస్తులను 48 గంటలలో పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ అనిల్,కిరణ్ కుమార్ లను పోలీస్ సిబ్బంది గంగారాం, చైతన్య లను అభినందించారు.

# తెలంగాణ లో గుండా రాజకీయ పాలన కొనసాగుతుంది!!

**మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు!!!**



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి నేపథ్యంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని పరామర్శించేందుకు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ నుంచి శివంపేట మండలంలోని గోమార గ్రామానికి విచ్చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడిని గురించి ఎమ్మెల్యే సునీత త లక్ష్మారెడ్డిని మాజీ మంత్రి హరీష్ రావు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు గుండెల రాజ్యం నడుస్తుంది. ప్రజల యొక్క హక్కులను పూర్తిగా కాలరాయిలాపడ్డాయి. కానీ మొన్నటికి మొన్న సిద్దిపేటలో కార్యాలయం పై దాడి రాత్రి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారి ఇంటి పై దాడి కావచ్చు. ఒక గుండా రాజ్యం తలపించే విధంగా పాలన కొనసాగుతుంది. తెలంగాణ ఉన్న మంచి పేరు మంట కలిపి బీహార్ రాష్ట్రం లాగా, ఒక రాయలసీమ ఫ్యాక్షనిస్టులాగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుంది. సునీత లక్ష్మారెడ్డి ఇంటిపై జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వ ప్రచారంతో జరిగిన దాడి. ఈ నియోజకవర్గ నాయకులు కావచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే మాటల ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ చూస్తుంది. ఇంట్లో ఎమ్మెల్యే లేరు కానీ గత కొన్ని సంవత్సరాలు ఈ దారిలో వినాయక ర్యాలీలు ఎప్పుడూ తీయలేదు. ఉద్దేశపురముగా దాడి చేయాలని సంకల్పంతో సునీత లక్ష్మారెడ్డి గారి ఇంటిముందు దారిలో ర్యాలీగా తీసి పటాకులు కాల్చడం ఇంట్లోకి పటాకులు పారవేయడం, ఇంట్లోకి చొరబడి పిల్లలపై దాడి చేయడం జరిగింది. ఎస్పీ గారితో మాట్లాడి వెంటనే కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటన వీడియోలో చాలా స్పష్టంగా కనబడుతుంది. ఈ కాంగ్రెస్కు ఉండాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ గ్రంధాలయసంస్థ చర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. శివంపేట మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మరియువివిధ మండలాల మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ మండల గ్రామ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు మరియు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ముగిసిన రాష్ట్ర ఆటో క్యాబ్ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు

**రాష్ట్ర అధ్యక్షుడిగా కంచర్ల జములయ్య, ప్రధాన కార్యదర్శిగా డి.వెంకటేష్ గౌడ్ ఎన్నిక.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : తెలంగాణరాష్ట్ర ఆటో క్యాబ్ మోటార్ వర్కర్స్ యూనియం (ఏఐటీయూసీ) రాష్ట్ర మహాసభలు రెండవ రోజు ముగింపు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్ లో రెండు రోజులపాటు జరిగి విజయవంతంగా ముగిసాయి. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నూతన కమిటీ మరియు మహాసభల తీర్మానాలు పత్రికలకి విడుదల చేసిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డి. వెంకటేష్ గౌడ్ ,డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా పి. మోహన్ రావు ,రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బత్తుల సత్యనారాయణ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చిట్టూరి అబ్బులు, షరీఫ్ ,మర్రి కృష్ణ ,చప్పిడి కోటేశ్వరరావు ,పత్తిపాటి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

**మహాసభలోనీ తీర్మానాలు...**

1)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఇస్తానన్న 12,000 తక్షణమే విడుదల చేయాలి. 2)మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు నెలకి 12,000 ఇవ్వాలి. 3)ఆటోమోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి 4)అర్హులైన ఆటో డ్రైవర్లకి ఇంద్ర ఇల్లు ఇవ్వాలి. 5)ఆక్సిడెంట్ల ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు ఇవ్వాలి 6)మహాలక్ష్మి పథకం ద్వారా నష్టమైన ఆటో డ్రైవర్. 7) థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలి. 8)సబ్సిడీపై ఆటో డ్రైవర్లకు బ్యాంకుల ద్వారా ఆటోలు ఇప్పించాలి పలు తీర్మానాలను మహాసభ లో ఆమోదించారు.

## సింగరేణి లాభాల వాటా పై కొన్ని ట్రేడ్ యూనియన్ల అసత్య ప్రచారం మానుకోవాలి

**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శేషగిరి భవన్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు గని కార్మికులకు గుర్తింపు సంఘం నాయకత్వాన యాజమాన్య ప్రభుత్వాలతో చర్చించి నికర లాభాలు 2388 కోట్ల రూపాయల పై 33% అనగా 788 కోట్ల రూపాయలను కార్మికులకు దసరాకు ముందుగా ఇప్పించుటకు ఒప్పించడం జరిగిందని, అలాగే గత ఆనవాయితీకి భిన్నంగా వరద బాధితులకు ఒకరోజు బేసిక్ ను సంస్థ లాభాలలో మనకు వాటా ఇవ్వగా మిగిలిన 67% నుండి అనగా యాజమాన్య నిధుల నుండి ఇప్పించడం జరుగుతుందని, అలాగే ప్రప్రదమంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రూపాయలు ఐదువేలు లాభాల బోనస్ రూపంలో ఇప్పిస్తున్నాము. కార్మికులకు లాభాల వాటా రూపంలో ఒక లక్ష యాబది వేల రూపాయల నుండి సరాసరి 2 లక్షల పైచిలుకు వరకు రూపాయలు కార్మికులకు అందబోతున్నాయి. అలాగే వ్యక్తిగతంగా వరద బాధితులకు ఒకరోజు బేసిక్ ను కంపెనీ ఖాతా నుండి ఇప్పించడంతో మరియు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ రూపంలో 5 వేలు రూపాయలు ఇప్పించడంతో సింగరేణి గని కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు కూడా కొత్త హక్కుతో పండుగలు చేసుకుంటుంటే సింగరేణిలో కార్మికుల విశ్వాసం పొందనటువంటి కొన్ని ట్రేడ్ యూనియన్ లీడర్లు ఈ అగ్రిమెంట్ పై బురద చల్లాలని ఉద్దేశంతో పని చేస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. కేఎల్ మహేంద్ర అవార్డుగా ప్రారంభమైన ఈ లాభాల వాటా బోనస్ 1999 - 2000 నుండి సింగరేణిలో గుర్తింపు సంఘం గా రెండవసారి గెలిచిన సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ దీనిని ప్రారంభించిన నుండి అనగా 25 సంవత్సరాల నుండి సంస్థ స్థూల లాభం నుండి కాకుండా నికర లాభం నుండి ఈ లాభాల వాటా చెల్లించడం జరుగుతుంది. ఈ సంవత్సరం కూడా స్థూల లాభం 4701 కోట్లు కాగా దాని నుండి ఈ సంవత్సరం బడ్జెట్ అవసరాలకు కొంత పోగా గత ఆనవాయితీ ప్రకారం నికర లాభం నుండి అనగా 2388 కోట్ల నుండి 33% అనగా 788 కోట్లు కార్మికులకు అందబోతున్నాయి. లాభాల వాటా పై అర్థరహిత విమర్శలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ దాని అనుబంధ సంఘమైన టీబీజీకేస్ యూనియన్ రాజకీయ అవసరాల కొరకు లాభాల వాటాను వాడుకుంటున్నట్లుగా కనబడుతుంది. గత 12 సంవత్సరాలు సింగరేణిలో గుర్తింపు సంఘం గా ఉండి నికర లాభం నుండే లాభాల వాటా ఇప్పించి ఈరోజు స్థూల లాభం నుండి వాటాను ఇప్పించమనటం అవకాశవాదమే. అందువల్ల ఇలాంటి కార్మిక విశ్వాసం కోల్పోయిన సంఘం మాటలు కానీ కొన్ని జాతీయ సంఘాలుగా ఉండి ఉనికి కొరకు వెంపర్లాడుతూ అవాకులు చవాకులు పేలుతూ పబ్బం కడుపుకుంటున్న వాళ్ళ మాటలపై గని కార్మికులు అప్రమత్తంగా ఉండి లోతుగా ఆలోచించి గుర్తింపు సంఘంపై విశ్వాసముంచి ఐక్యంగా మన హక్కులు మనం సాధించు కొనుటకు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి, కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్ వి.రమణ మూర్తి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యధర్శి వి మల్లికార్జునరావు , వైస్ ప్రెసిడెంట్లు క్రిస్టఫర్, కె రాములు,అసిస్టెంట్ కార్యదర్శి కే. రాము, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సందేబోయిన శ్రీనివాస్, యూనియన్ కోశాధికారి సోమయ్య , ఫిట్ సెక్రటరీలు ఎస్.కె హుమాయున్, మధు కృష్ణ, కుమార్ , కమల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసిన



**టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ.**

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : టీబీజీకెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సాధించిన నికర లాభం 4701కోట్లపై ప్రకటించిన 33% వాటా ఇవ్వాలని అలాగే సింగరేణి పై రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యం తగ్గించాలని కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలియచేయడం జరిగింది. 4701కోట్లు నికర లాభం ప్రకటించి ప్రభుత్వం 2289కోట్లు సంస్థ దెవలప్ మెంట్ కొరకు అనిచెప్పి పక్కన పెట్టడం 2412 కోట్లలో 33% ఇస్తమానడం ప్రభుత్వ దొంద వైఖరికి నిదర్శనం అన్నారు. 4701కోట్లలో 33%కార్మికులకు1550కోట్లు పంచగ మిగిలిన 67% 3150కోట్లు సంస్థ దెవలప్ మెంటు కొరకు వాడలని గతంలో ఎప్పుడూ లేనిది కొత్త వరవడి తో కొంత అమౌంట్ పక్కన పెట్టడం దొందా వైఖరితో కొంత అమౌంట్ తీసి పంచడం అనేది కార్మికుల కష్టార్జితాన్ని దోచుకోవడమే అని అలాగే రాజకీయ జోక్యం వల్ల సంస్థ మనగడకు, కార్మికులకు ఇబ్బంది కలుగుతుందని రాజకీయ జోక్యాన్ని తగ్గించలని వెంటనే ప్రకటించిన మొత్తం లాభాలలో నుండి 33% కార్మికులకు వెంటనే డేట్ ప్రకటన చేసి కార్మికుల ఎకౌంటులలో వేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రికగ్నైజ్డ్, రిప్రజెంటేషన్ యూనియన్ నాయకులు కార్మికుల్ని మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని యూనియన్ ఎలక్షన్ జరిగి రికగ్నైజ్డ్ ,రిప్రజెంట్ యూనియన్లుగా 9 నెలలు నుండి ఎన్నికై కార్మికులకు ఇస్తానన్నా హామీలు ఒకటి కూడా ఇప్పటివరకు అమలు చేపించకుండా మరచిన యూనియన్లు కార్మికుల్ని మభ్యపెడుతున్నారు. 4701 కోట్ల రూపాయలు టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి , చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ సొంతగా చెప్పిన నికర లాభం కాదని రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చెప్పినదేనని అనడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్, చుంచుపల్లి మండల మాజీ ఎంపీపీ భదవత్ శాంతి, వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, అంబుల వేణుగోపాల్, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్లు వసికర్ల కిరణ్ కుమార్,కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, సూరజ్, వెంకటేశ్వర్లు,తోగరు రాజశేఖర్,అశోక్, సురేందర్,కుమార్,,జైపాల్, రవి వర్మ, సూరజ్, శైలర్, కిరణ్, అరుణ్, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాయి,మైన్ ఉద్దీన్ శంకర్ సుందర్, సురేందర్, చంద్రయ్య,నగేష్,షరీఫ్, ఖాజా,శంకర్, సుందర్, ఊసేన్, గౌస్ భాయ్, రాజశేఖర్,సూరి,సూర్యనారాయణ, ప్రకాష్, షణ్ముఖ్ సిద్ధు పాల్గొన్నారు.

# కొత్తగూడెం లోని చుంచుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ముగిసిన శిక్షణ తరగతులు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, మంచినీటి గ్రామ సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు జరిగిన మంచినీటి నాణ్యత శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై గ్రామాలలో మంచినీటి సహాయకులు చురుకుగా పనిచేస్తే గ్రామాలలో ప్రజలకు వ్యాధులు రాకుండా అడ్డుకట్ట వేయొచ్చు అన్నారు. గ్రామాలలో గ్రామ మంచినీటి సహాయకులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ మరియు ఇంట్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నలిని, తిరుమలేష్ పాల్గొని గ్రామాలలో ప్రతిరోజు మంచినీటి ట్యాంకుల వద్ద ప్రజలకు వ్యాధులు రాకుండా క్లోరినేషన్ చేయాలని మంచినీటి గ్రామ సహాయకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బ్రహ్మదేవ్ శివయ్య ,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ వెంకటస్వామి, వసంత మరియు నీటి నాణ్యత ప్రయోగశాలల టెక్నీషియన్స్ వరుణ్ నజీర్ ప్రవీణ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యానికి భద్రత !!

## భారీ వర్షాల వల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ కీలక నిర్ణయం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** గత కొన్ని రోజుల నుంచి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న విషయం పట్ల వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు, రెండు మూడు రోజుల్లో వాతావరణ శాఖ సూచన మేరకు వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి రైతు సోదరుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని మన ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి సూచన మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ రైతు సోదరులకు ముందస్తుగా విజ్ఞప్తి చేయడం వల్లనే రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డ్ కు తరలించిన మార్కెట్ యార్డులో రైతుల నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు, రైతులు నష్టపోకుండా ముందు జాగ్రత్త తీసుకోవడం వల్లనే రైతులు నష్టపోలేదని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కృషి చేశారు, వనపర్తి నియోజకవర్గంలోని ఇతర పరిధిలోని తదితర గ్రామాల నుంచి రైతు సోదరులు తెచ్చే ధాన్యాన్ని గోదాంలో కానీ షెడ్డుల్లో కానీ ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఆరు బయట ధాన్యాన్ని ఆరబోసుకోవడం వర్షాలకు నష్టపోకుండా కాపాడుకోవాలని ఆయన సందర్భంగా సూచించారు, రైతు సోదరులు కూడా ఆరు బయట ధాన్యం ఆరబోస్తే వారు నష్టపోకుండా గత రెండు మూడు రోజుల నుంచి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ సందర్శించి రైతు సోదరులకు కవర్లు ఇతర వసతులు కల్పించారు, వర్ష సూచన మేరకు దయచేసి రైతు సోదరులు గమనించగలరు గతంలో జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా మార్కెట్ కమిటీ రైతుల పక్షాన జాగ్రత్త వహిస్తూ రైతులకు అన్ని విధాల చేతోడు వాదోడుగా పనిచేశారు, ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి సూచనల మేరకు మార్కెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమని రైతులు అభినందనలు తెలిపారు.

# ఇంటర్ విద్య అర్హతతో రైల్వేలో 3,445 పోస్టులు



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** దక్షిణ మధ్య రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వే జోన్లలో ఖాళీగా ఉన్న 3,445 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో ఎన్టీపీసీ నాన్-టెక్నికల్ పాపులర్ అండర్ గ్రాడ్యుయేట్ కేటగిరీలో కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్, అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్, ట్రైన్స్ క్లర్క్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులు ఉన్నాయి. 12వ తరగతి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కాగా.. చివరి తేదీ అక్టోబర్ 20

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 346వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్**(గౌతమ్ న్యూస్):** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో శివనగర్ , వరంగల్ జిల్లా కు చెందిన " కోమల పుట్టినరోజు సందర్భంగా విశాల్ సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 346 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాల్ , సోమ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 'మిస్ యూనివర్స్ ఇండియా 2024'గా రియా సింఘా



జైపూర్**(గౌతమ్ న్యూస్):** జైపూర్ లో నిర్వహించిన పోటీల్లో మిస్ యూనివర్స్ ఇండియా -2024గా రియా సింఘా నిలిచింది. మిస్ యూనివర్స్ ఇండియా 2024 గ్రాండ్ ఫినాలే రాజస్థాన్లోని జైపూర్ లో జరిగింది. రియా విజేతగా నిలిచి ప్రతిష్టాత్మక టైటిల్ ను కైవసం చేసుకోవడంతో ఈవెంట్ ఉత్సాహంగా మారింది. గ్లోబల్ మిస్ యూనివర్స్ 2024లో భారత్ తరుపున ఆమె ప్రాతినిధ్యం వహించనుంది.

# రజక ముద్దుబిడ్డ వడ్లకుంట చిట్టెమ్మ కు ఘన నివాళులు

## సంస్మరణ సభ విజయవంతం రజక సంఘం అధ్యాక్షులు ముదిగొండ రాంబాబు ముసలయ్య




అన్నపురెడ్డిపల్లి,**(గౌతమ్ న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఎర్రగుంట గ్రామానికి చెందిన రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు వండ్లకుంట హుస్సేన్ భార్య వడ్లకుంట చిట్టెమ్మ ఇటీవల పరమపదించారు . వృత్తిదారుల సంఘం



అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షురాలు సాలి కోళ్ల శివకుమారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య హాజరై వడ్లకుంట చిట్టెమ్మకు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో రజకులు మరణాలు కుక్క చనిపోతే గోడౌతల పడేసినట్టు మన బ్రతుకులు ఉన్నవి దానికి భిన్నంగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అనపరెడ్డిపల్లి మండలంలో ఎర్రగుట్టుకోవడం గ్రామంలో ఇటీవల మరణించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘం జిల్లా కమిటీ సభ్యులు భార్య రజక వృత్తిదారుల సభ్యురాలు చిట్టెమ్మ సంస్మరణ సభ నిర్వహించడం చాలా ఆనందంగా ఉన్నదని ఇటువంటి సభ నిర్వహించటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇదే ప్రథమము అని రానున్న కాలములో రజకులు ఇంతే ఐక్యతగా ఉండి వారి అభివృద్ధిని మెరుగుపరుచుకోవాలని మరి ఐక్యతను చాటుకోవాలని సూచించారు అనంతరం ఈనెల 26వ తారీకు స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జరుగుతున్నావని మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న రజకులు అందరికి ఆహ్వానం ఉన్నదని అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదేవిధంగా ఈ సమావేశానికి స్థానిక కలెక్టర్ గారు హాజరవుతున్నారని మన సమస్యలు వివరించుకోవచ్చని తెలియజేశారు మరియు మన సమస్యలైనా 50 సంవత్సరాలు ఉన్న ప్రతి రజకుడికి పెన్షన్ ఇవ్వాలని రజక ఫెడరేషన్ అమల్లోకి తీసుకువచ్చి ప్రతి రజక సొసైటీ గ్రూపులకు కి పది లక్షలు రుణాలు మంజూరు చేయాలని .ఉచిత విద్యుత్తు 250 యూనిట్ల ఉచిత పథకానికి వెంటనే నిధులు కేటాయించాలని ప్రభుత్వం ఇచ్చే ఆరుగారంటే పథకాలు రజకులకు ఎటువంటి నిబంధన లేక వర్తింపజేయాలని రజకులపై జరిగే దాడులు దౌర్జన్యాలు అరికట్టానికి రజకులకు రక్షణ చట్టం కల్పించాలని స్థానిక సంస్థల ఎలక్షన్లో బీసీలలో ఏబిసిడి వర్గీకరణ చేసి రజకులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు నంద్యాల వెంకటేశ్వర్లు, బిక్షం,రామ తులసి,నాగయ్య,రోజా రాణి సుధాకర్,, శ్రీహరిటీ పుల్లయ్య, నరసింహారావు, జయరాజు, రాఘవులు,వి గోపాల్రావు,విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు,రాజేశ్వరి రాధ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో రైతులు దోపిడీకి గురికాకుండా చర్యలు చేపట్టాలి

## మార్కెట్ బైలాను తూచా తప్పకుండా అమలు చేయాలి మార్కెట్ కార్యదర్శికి మెమోరాండం ఇచ్చిన ఏఐకెఎఫ్ ప్రతినిధి బృందం



వరంగల్**(గౌతమ్ న్యూస్):** వ్యవసాయ మార్కెట్లో బైలాను తూచా తప్పకుండా అమలు చేసి రైతులు పండించిన పంటలను దోచుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో నెలకొన్న సమస్యలపై



మార్కెట్ కార్యదర్శి శ్రీమతి పోలేపాక నిర్మల గారిని కలిసి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులు అష్ట కష్టాలు పడి పండించిన పంటలు చేతికి వస్తున్న దశలో అమ్మకానికి మార్కెట్ కు తీసుకువస్తున్నారని ఇలాంటి తరుణంలో రైతుల పంటలకు రక్షణ కల్పిస్తూ అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్ కనుగుణంగా రైతుల పంటలకు డిమాండ్ కల్పిస్తూ చర్యలు చేపట్టాలని రైతులు అమ్మకానికి తీసుకువచ్చిన అన్ని రకాల ఉత్పత్తులను మార్కెట్లోనే తూకం వేయాలని అలాగే మార్కెట్ బైలాను తూచా తప్పకుండా అమలు చేస్తూ అధిక కమిషన్ వసూలు చేసే ఏజెంట్లు వ్యాపారుల లైసెన్సులను శాశ్వతంగా రద్దుపరిచి కఠిన చర్యలు చేపట్టాలని రైతుల పంటలను దాచుకునే కోల్డ్ స్టోరేజీలలో అధిక చార్జీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పించి రైతులను కాపాడాలని, సీసీఐ పత్తి కొనుగోళ్ల సందర్భంలో జరిగే దోపిడిని నివారించేందుకు మార్కెట్ సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన నష్టం వాటిల్లిన రైతుల పక్షాన ఏఐకేఎఫ్ ముందుండి పోరాడుతుందని తెలిపారు. తన పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నష్టం జరగకుండా చర్యలు చేపడతారని మార్కెట్ కార్యదర్శి శ్రీమతి పోలేపాక నిర్మల హామీ ఇచ్చారు. రైతులకు మార్కెట్లో కలిగే ఇబ్బందుల గురించి మీ దృష్టికి వచ్చిన విషయాలను తనకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి ఏఐసిటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ జిల్లా నాయకుడు ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబ్స్ కు బ్రాండ్ కాస్టింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## రౌండ్ టేబుల్ మీట్ లో వక్తలు

హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు,అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సోమవారం హోటల్ టూరిజం ప్లాజాలో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు, యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ %డ% బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాలపై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని,రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్కయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు.

వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఎలాంటి చట్టబద్ధత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జిఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది.

# ఇంపాక్ట్ మోటివేషనల్ ,పబ్లిక్ స్పీకర్ గా సర్టిఫికెట్ అందుకున్న సిరికొండ అనిల్ కుమార్



ఖానాపురం**(గౌతమ్ న్యూస్):** ఇంపాక్ట్ మోటివేషనల్ ,పబ్లిక్ స్పీకర్ గా వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేటకు చెందిన గురుకుల ఉపాధ్యాయుడు సిరికొండ అనిల్ కుమార్ ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షుడు అప్పనగిరి వెంకటేశ్వర్‌రావు, భూపాలపల్లి సీఐ బి. నరేష్‌కుమార్, ఇంపాక్ట్ రీజనల్ డైరెక్టర్ తిరుపతి, ఇంచార్జి పెద్ది పృథ్వీ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ప్రముఖ పబ్లిక్ స్పీకింగ్ కోచ్ గంపా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో 25 రోజుల ఆన్ లైన్ తరగతులు,ఆనెల 21,22 న భూపాలపల్లి లో ఆఫ్ లైన్ లో జరిగిన ట్రైనింగ్ కి హాజరయ్యి విజయవంతంగా శిక్షణ పూర్తి చేశారు.కాగా సిరికొండ అనిల్ కుమార్ బెస్ట్ ప్రొఫెషనల్ ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకున్నారు. సమాజంలో ఉన్న అన్ని రుగ్మతలను రూపు మాపటానికి పాఠశాల దశలోనే విద్యార్థులకు కావలసిన అన్ని నైపున్యాలను అందించటం తో పాటు పోటీ ప్రపంచంలో ఒత్తిడిని జయించటం కొరకు శిక్షణ మరియు మానసిక ఆరోగ్యం, ఉల్లాసంగా తరగతులు నిర్వహించటం అవసరం. దీనికి గాను ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకుల విద్యార్థులు లక్ష్యంగా ఇంపాక్ట్ మోటివేషనల్ ట్రైనర్ గా మరియు పబ్లిక్ స్పీకర్ గా తన వంతు పాత్రను పోషిస్తాను అని అనిల్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డు వివాదం



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** తిరుమల లడ్డూ వివాదం రోజురోజుకు ముదురు తుంది, నెయ్యి కల్తీ, విశ్వాసానికి ప్రతీక అయిన తిరుమల ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న అభియోగాలు ఇటు ఆంధ్రప్రదేశ్ తోపాటు అటు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలంటూ రాజకీయ నేతలు, ఆధ్యాత్మికవేత్తలు, పలువురు ప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చేందుకు, సమగ్ర విచారణకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం కూడా ప్రకటించింది.. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ వివాదం సర్వోన్నత న్యాయస్థానానికి చేరింది.. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టుకు రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. బిజెపీ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ నేత వైవీ సబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు.తిరుమల లడ్డూ వ్యవహారంలో సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై విచారణ చేయాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి విజ్ఞప్తి చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారని.. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దీనిపై విచారణ జరగాలని కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టులో సుబ్రహ్మణ్యస్వామి పిల్ దాఖలు చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో విచారణ కోరుతూ వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి సైతం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి లేదా నిపుణులతో విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి కోరారు. ఈ పిటీషన్ ను స్వీకరించిన ఏపీ హైకోర్టు విచారణ చేపట్టనుంది.

## లడ్డు ఆరోపణలపై తిరుమలలో భూమన ప్రమాణం..!!



**అమరావతి,:** తిరుమల లడ్డు వివాదంపై మాజీ చైర్మన్ భూమన ప్రమాణానికి సిద్ధమయ్యారు. తమ హయాంలో లడ్డు ప్రసాద విషయంలో అపచారం జరిగిందని ఆరోపణ పైన ఆయన తిరుమలలో స్పందించారు. ఇటువంటి రాజకీయ వ్యాఖ్యలకు అవకాశం లేకుండా వ్యవహరించాలని భూమనకు పోలీసులు ఆదేశించారు. ఆ తర్వాత తిరుమల లో హారతి ఇస్తూ భూమన తాము ఎటువంటి తప్పు చేయలేదంటూ చెప్పుకొచ్చారు. తిరుమల లడ్డు విషయంలో టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమలకు చేరుకునే ముందు ఆయనతో పాటుగా తిరుపతి ఎంపీ గురుమూర్తి నుంచి ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు చేయవద్దంటూ పోలీసులు నోటీసులు ఇచ్చారు. తిరుమల చేరుకున్న భూమన పుష్కరిణిలో స్నానం చేశారు. అనంతరం అఖిలాండబద్ధ కర్పూర నీరాజనం అందించారు. హారతి వెలిగించి తాను ఎటువంటి తప్పు చేయలేదని.. రాజకీయాల కోసం పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని వాడుకుంటున్నారు అంటూ వ్యాఖ్యానించారు. తాము ఏ పొరపాటు చేసిన తన కుటుంబం మొత్తం సర్వ నాశనం అవుతుందంటూ చెప్పుకొచ్చారు. భూమన వ్యాఖ్యలు చేస్తున్న సమయంలోనే అక్కడ ఉన్న విజిలెన్స్ సిబ్బంది ఆయనను పక్కకు తీసుకువెళ్లారు. పోలీసులు తీసుకువెళ్తున్న సమయంలోనే భూమితో పాటు ఆయన మద్దతుదారులు గోవింద నామం స్మరిస్తూ నిరసన వ్యక్తం చేశారు. టిటిడి మరో మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి సైతం తాను దేవదేవుడు ముందు ప్రమాణానికి సిద్ధమని ఇప్పటికే స్పష్టం చేశారు. సుబ్బారెడ్డి ఇప్పటికే హైకోర్టు తో పాటు సుప్రీంకోర్టులో లడ్డు వివాదంపై విచారణ చేపట్టాలని పిటిషన్లు దాఖలు చేశారు. బిజెపి మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సైతం ఇదే అంశం పైన సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. లడ్డు వివాదం పైన విచారణ చేయించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే ఈ వివాదం పైన సీట్ ఏర్పాటు చేసింది. తిరుమలలో మహాయాగం నిర్వహించారు. ఈ సాయంత్రం భక్తులంతా దీపారాధన సమయంలో క్షమా మంత్రం పఠించాలని ఈవో శ్యామలరావు సూచించారు.

## పవన్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా మహాయాగం



**అమరావతి,:** తిరుమల లడ్డు కల్తీ ఘటనను నిరసిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా తెనాలి వైకుంఠపురం దేవస్థానంలో తలపెట్టిన మహాయాగంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. గత పాలకులకు తిరుపతి దేవస్థానం టికెట్లు అమ్ముకునే శ్రద్ధ, లడ్డు తయారీపై లేదని విమర్శించారు. ప్రధాన దేవాలయాల్లో సంప్రోక్షణ యాగాలు చెయ్యాలని దేవాదాయ శాఖ ఆదేశాలతో తెనాలి వైకుంఠపురంలో మహా యాగం నిర్వహించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తలపెట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా మహా యాగం చేపట్టామన్నారు. వందల ఏళ్ళ నుంచి స్వామివారికి లడ్డు రూపంలో అందించే మహా ప్రసాదం కోట్లాది భక్తులు భక్తి భావంతో హృదయానికి అద్దుకొని స్వీకరిస్తారన్నారు. మన పూర్వీకులు లడ్డు ద్వారా మన సంస్కృతి ధర్మంతో అందించటం జరిగిందన్నారు. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు. తిరుమల దేవస్థానం విషయంలో కేవలం అహంకారంతో చేసిన పనులను, పాలకులు స్వార్థాల కోసం ఆలయాలను ఉపయోగించుకుంటున్నారన్నారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే 'అమృత్'పై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు



**హైదరాబాద్, :** ప్రజల దృష్టి మళ్లించేందుకే 'అమృత్'పై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు చేస్తున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. అవినీతి బయటకు రావాలంటే సీవీసీ విచారణ కోరాలని, దేశంలో పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చే ఒక సదుద్దేశ్యంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమృత్ పథకాన్ని ప్రవేశపెడితే.. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకుండా చేస్తున్నాయన్నారు. ఈ పథకంలో అవినీతి జరిగిందని ఈ రెండూ పార్టీలు ఒకదానిపై మరొకటి ఆరోపణలు గుప్పించుకుంటూ డ్రామాలాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రత్యారోపణలు చేయడం దొందుదొందే అన్న చందంగా ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా..'కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలులో వైఫల్యాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు వీరిరువురూ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకుంటూ డ్రామాను రక్తి కట్టించే ప్రయత్నం చేస్తున్నారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా వీరిద్దరూ ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి, తమకు కావాల్సిన వాళ్లకు కాంట్రాక్టులు ఇప్పించుకొని, పెద్దఎత్తున కమీషన్లు కొట్టేశారన్నది వాస్తవం. ఈ స్కీంలో చోటుచేసుకున్న అవినీతిని వెలికితీయాలన్నా బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణల్లో నిజానిజాలు బయటకు రావాలన్నా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో ఈ కేంద్ర పథకం అమలుపై విచారణ జరిపించాలి. ఇందుకు అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై విచారణ కోరుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ (సీవీసీ)కు లేఖ రాయాలి. రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే దీనిపై విచారణ జరిపేందుకు సీవీసీని ఒప్పించేలా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి హెూదాలో నేను వ్యక్తిగతంగా చొరవ చూపుతాను. తెలంగాణలో అమృత్ పథకం సక్రమంగా అమలవుతుందని, ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని, కాంట్రాక్టు కట్టబెట్టడంలో పక్షపాతం చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే తక్షణమే సీవీసీకి లేఖ రాయాలి. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడినట్టు భావించాల్సి వస్తుంది. 6 గ్యారంటీల అమలులో వైఫల్యం, హైడ్రా కూల్చివేతల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే 'అమృత్' విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్డ్రామాలాడుతున్నాయని స్పష్టమవుతోంది.' అని బండి సంజయ్ అన్నారు.

## మోడీ "మన్ కీ బాత్" వినేందుకు ప్రజలు సిద్ధంగా లేరు..



**న్యూఢిల్లీ,:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ శ్రీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని, బీజేపీని తీవ్రంగా టార్గెట్ చేశారు. జమ్మూకశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడం ద్వారా ఇక్కడి ప్రజల ప్రజాస్వామ్య హక్కులను బీజేపీ హరించిందని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీకి '56 అంగుళాల ఛాతీ' ఉందని చెప్పడాన్ని మీరు తప్పక చూసి ఉంటారని రాహుల్ గాంధీ అన్నారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని.. గత ఎన్నికల ఫలితాల ఆధారంగా ఆయన వ్యాఖ్యానించారు. ఇండియా బ్లాక్, కాంగ్రెస్ పార్టీలు నరేంద్ర మోడీ సైకాలజీని మార్చేశాయన్నారు. ప్రధాని మోడీ సుదీర్ఘ ప్రసంగాలు చేస్తారని, ఆయన తన భావాల గురించి మాట్లాడుతారని, కానీ నిరుద్యోగం గురించి మాట్లాడరని రాహుల్ గాంధీ అన్నారు. ముందు దేశంలో నిరుద్యోగాన్ని తొలగించండి.. ద్రవ్యోల్బణాన్ని తగ్గించండి.. యువతకు దార్శనికత ఇవ్వండి.. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా ఇవ్వండి.. ఈ విషయాలపై మోడీ స్పందించాలన్నారు. మోడీ 24 గంటలూ తన మనసులోని మాట(మన్ కీ బాత్) ను చెబుతూనే ఉంటారని.. కానీ ప్రస్తుతం ఎవరూ ఆయన మాట వినడానికి ఇష్టపడటం లేదన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు రాకపోవడంతో దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ఇది నరేంద్ర మోడీ ఇచ్చిన బహుమతని విమర్శించారు.

# నాడు వద్దన్నారు.. నేడు కావాలంటున్నారు..



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు ముందు ఏ వైసీపీ నాయకుడు నోరు విప్పినా పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేసేవాళ్లు. 2019 నుంచి 2024 వరకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వైసీపీ రాజకీయంగానే కాకుండా వ్యక్తిగతంగానూ టార్గెట్ చేసింది. వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించినా పవన్ కళ్యాణ్ ఎక్కడా బెదరలేదు. ప్రతి విమర్శకు సమాధానం చెబుతూ గట్టిగా ఎదురొడ్డి నిలబడ్డారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలకు పనికిరారని, ఎన్నికల తర్వాత జనసేన పార్టీ ఉండబోదంటూ వైసీపీ అధ్యక్షులు జగన్‌తో సహా ఆ పార్టీలో సీనియర్ నేతలంతా ఇదే మాట చెప్పారు. కానీ ఎన్నికల ఫలితాల తర్వాత సీన్ రివర్స్ అయింది. పవన్ కళ్యాణ్‌ను తీవ్రంగా విమర్శించిన నాయకులే ఆయన నాయకత్వంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. పవన్ సిగ్నల్ ఇస్తే చాలు జనసేనలో చేరేందుకు రెడీ అంటున్నారు. జనసేనలో ఉంటే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని కొందరు వైసీపీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారట. పవన్ కళ్యాణ్‌ను విమర్శించిన నాయకులు నేడు అడ్రస్ లేకుండా పోయారనే చర్చ జరుగుతోంది. రాజకీయాల్లో ఆవేశం, అధికారం ఉందనే అహంకారం పనికిరాదని.. ఏదైనా ఆలోచించి చేయాలనేది పవన్ కళ్యాణ్ తీరు చూస్తే అర్థమవుతోంది. విపక్షంలో ఉన్నప్పుడు.. అధికారంలో ఉన్నప్పుడు పవన్ వ్యవహారశైలిలో పెద్దగా మార్పు కనిపించడం లేదట. ఎప్పుడైనా పేదవాడికి న్యాయం జరగాలనేది పవన్ సిద్ధాంతంగా పెట్టుకోవడంతోనే రోజురోజుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందనే చర్చ జరుగుతోంది.

### జనసేనకు డిమాండ్..

వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తీరు నచ్చక కొందరు నేతలు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది జనసేనలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. బాలినేని శ్రీనివాస రెడ్డి, కిలారి రోశయ్యతో పాటు మరికొందరు నేతలు తమ రాజకీయ భవిష్యత్తుకు జనసేననే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్‌ను తీవ్రంగా విమర్శించిన నాయకులే ఇప్పుడు జనసేనకు జై కొడుతూ ఆ పార్టీలో చేరుతున్నారు. జనసేనకు రాజకీయ భవిష్యత్తు లేదంటూ మాట్లాడిన వాళ్లే తమ రాజకీయ భవిష్యత్తు కోసం జనసేనలోకి క్యూకడుతున్నారనే ప్రచారం జరుగుతోంది.

### పరిమితులు పెట్టడంతోనే..

జనసేనలోకి వచ్చేందుకు వైసీపీకి చెందిన నేతలు అధిక సంఖ్యలో ఆసక్తి చూపిస్తున్నప్పటికీ పవన్ కళ్యాణ్ విధించిన పరిమితులతో అందరినీ చేర్చుకోవడంలేదట. ముఖ్యంగా అధికారం ఉందనే అహంకారంతో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలపై రాజకీయ వేధింపులకు పాల్పడిన వైసీపీ నేతలను చేర్చుకోకూడదని పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అవినీతి ఆరోపణలు ఉన్న నాయకులను దూరం పెట్టాలని ఇప్పటికే పవన్ కళ్యాణ్ తన పార్టీ సీనియర్లకు చెప్పారట. ఎక్కడైనా ఇతర పార్టీల నుంచి కొత్త నాయకులను చేర్చుకుంటే అక్కడ ఇప్పటికే ఉన్న స్థానిక నాయకుల గౌరవానికి ఎలాంటి భంగం కలగకుండా ఉండేలా చూడాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. దీంతో ఎక్కువమంది పార్టీలోకి వచ్చేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నా పవన్ పెట్టిన పరిమితులతో కొందరికే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు తెలుస్తోంది.

# మోదీ పాలనకు ప్రజాభి'వంద'నం



వికసిత్ భారత్ సంకల్పం సాకారం లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ బలమైన పునాదులు వేస్తున్నారు. ఒక నిర్ణయాత్మక, మహా సంకల్ప సాధన కోసం మార్గనిర్దేశనం చేస్తున్నారు. మునుపెన్నడూ లేనిరీతిలో సమాజంలోని ప్రతి వర్గానికి సాధికారతనిచ్చేలా దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటూ, సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు చేరేలా పాలన అందిస్తున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా పేదలు, మధ్యతరగతి, అణగారిన ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం కీలక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ 3.0 మొదటి వందరోజుల పాలనలో రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులతో వ్యవసాయం, మౌలికవసతులు సహా వివిధ కీలక రంగాలకు పెద్దపీట వేశారు. ఎన్‌డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకుంది. మోదీ పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పథకాలు, విద్య, వైద్యం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, భద్రత, ఇంధనం, సాంకేతికత వంటి అనేక రంగాలలో గత వంద రోజుల పాలనలో మోదీ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంది. దేశ ప్రగతిలో గణనీయ భాగస్వామ్యం రీత్యా వ్యవసాయానికి భవ్యమైన భవిష్యత్తును కల్పించేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. రైతుల సమస్యల పరిష్కారంతో పాటు ఆదాయం రెట్టింపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది. ఇటీవల పీఎం కిసాన్ నిధి 17వ వాయిదా కింద 9.3 కోట్ల మంది రైతులకు 20 వేల కోట్లు అకౌంట్లలో జమచేసింది. వంద రోజుల పాలనలో వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ.. గ్రామీణ పరిశ్రమలు, స్టార్టప్ కంపెనీలకు అండగా నిలిచేలా 750 కోట్ల రూపాయలతో 'అగ్రిష్యూర్' పథకాన్ని ప్రారంభించింది. గోధుమలను నిల్వ ఉంచడానికి 3 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ధాన్యాగారాలను ఏర్పాటు చేసింది. 2024-25 ఖరీఫ్ సీజన్‌కు కనీస మద్దతు ధరను పెంచి, రైతాంగానికి రూ.2 లక్షల కోట్లు ప్రయోజనం చేకూర్చింది. వ్యవసాయాన్ని సుస్థిరం చేసేందుకు ఆర్థిక, సామాజిక, పర్యావరణ అంశాలకు విధివిధానాల రూపకల్పన చేసింది. విపత్తుల నుంచి రైతులను రక్షించేందుకు అవసరమైన వ్యవస్థను నిర్మించింది. 2 వేల కోట్ల నిధులతో 'మిషన్ మౌసం' పథకాన్ని ప్రవేశపెట్టింది. మత్స్యకార రంగం బలోపేతానికి 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కులను ఏర్పాటు చేసింది. ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా రూ.28,602 కోట్లతో దేశవ్యాప్తంగా 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీస్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 2,361 కోట్ల నిధులతో ఒక ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని తెలంగాణలోని జహీరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ పారిశ్రామికాభివృద్ధి మరింత వేగంగా ముందడుగు వేయనుంది. హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, ఝరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం జరగనుంది. ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారతదేశంలో లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు సాంకేతికతను అందిపుచ్చుకుంటోంది. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు, బొగ్గు, ఇనుప ఖనిజం, ఉక్కు, సిమెంట్, బాక్సైట్, సున్నపురాయి, అల్యూమినియం పౌడర్, గ్రానైట్, బ్యాలస్ట్, కంటైనర్లు మొదలైన సరుకుల రవాణాకు కనెక్టివిటీ పెంచడంపై దృష్టి సారించింది. ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడం, సరుకు రవాణా వ్యయాన్ని తగ్గించడం, చమురు దిగుమతి, కర్బన ఉద్గారాలను తగ్గించడం లక్ష్యంగా, రోడ్డు, రైలు, ఓడరేవులు, వైమానికమార్గాల కనెక్టివిటీని, ఆర్థిక వృద్ధిని బలోపేతం చేయడం కోసం 3 లక్షల కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టింది. ప్రపంచంలోనే 10 అత్యుత్తమ ఓడరేవుల్లో ఒకటిగా నిలిచేలా 76,000 కోట్ల నిధులతో మహారాష్ట్రలో 'వదవాన్' ఓడరేవుకు శంకుస్థాపన చేసింది. వివిధ రాష్ట్రాలలో 900 కిలోమీటర్ల మేరకు రైల్ నెట్‌వర్క్‌ను విస్తరించేలా 24,600 కోట్ల రూపాయలతో 8 నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులు ప్రారంభించింది. ఇందులో తెలంగాణ నుంచి కూడా ఓ రైల్వే లైను ఉంది. 4,109 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో.. భద్రాచలం-మల్కన్‌గిరి మధ్య 173 కి.మీ.ల ప్రాజెక్టుకు ఆమోదముద్ర పడింది. 900 కిలోమీటర్ల మేర 8 జాతీయ రహదారుల అభివృద్ధికి 50,600 కోట్ల రూపాయలు కేటాయించింది. దేశంలో 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా వర్తింపచేయాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో దాదాపు 4.5 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. వృద్ధులు 5 లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందే అవకాశం ఉంటుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు. ఖరీదైన మూడు కేన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని మినహాయించింది. మెడికల్ కాలేజీల సంఖ్య పెంచి, అదనంగా 75 వేల సీట్లను పెంచి వైద్య విద్యను ప్రోత్సహిస్తోంది. సైన్స్, టెక్నాలజీ రంగంలో సృజనాత్మకతకు పెద్దపీట వేసేలా.. రూ.10,600 కోట్లతో విజ్ఞాన్ ధారా పథకాన్ని ప్రారంభించింది. భారతదేశం నానాటికీ బలం పుంజుకోవడానికి మూలం దేశంలోని యువశక్తే. అందుకే వారిని మరింత శక్తిమంతం, స్వయంసమృద్ధం చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. అందుకు అనుగుణంగా యువతకు ఉపాధి, స్వయం-ఉపాధి లక్ష్యంగా ఎన్నడూ లేనిరీతిలో అవకాశాలు కల్పించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. యువతలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన కోసం 2 లక్షల కోట్ల నిధులతో ప్రధానమంత్రి ప్యాకేజీని ఏర్పాటుచేసింది. దీంతో 4.1 కోట్ల మంది యువతకు లబ్ధి చేకూరనుంది. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీని నిరోధించి, పారదర్శకత తీసుకొచ్చేందుకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చింది. తెలంగాణలో పేపర్ లీకేజీలతో లక్షల మంది యువత జీవితాలు బుగ్గిపాలయ్యాయి. కీర్తి (ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్) కార్యక్రమం తీసుకొచ్చి, అనేక మంది క్రీడాకారులకు ప్రోత్సహిస్తోంది. మహిళలు కొనుగోలు చేసే ఆస్తులపై స్టాంప్ డ్యూటీ తక్కువ ఉండేలా రాష్ట్రాలను ప్రోత్సహిస్తోంది. నారీ శక్తికి లబ్ధి చేకూర్చేలా అభివృద్ధి పథకాలకు 2024-25 బడ్జెట్‌లో 3 లక్షల కోట్లు కేటాయించింది. 48 లక్షల మంది స్వయం సహాయక బృందాల సభ్యులకు లబ్ధి చేకూరేలా 4.3 లక్షల మందికి 2,500 కోట్ల రూపాయలతో రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేసింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, సంరక్షణ కోసం, వక్ఫ్ (సవరణ) బిల్లు, 2024ను ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు పీఎం సూర్యఘర్ ముక్త్ బిజిలి యువజన పథకం కింద భారీ సబ్సిడీ పథకాన్ని తీసుకొచ్చింది. 3.5 లక్షల ఇండ్లలో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నది. దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే క్రమంలో రెన్యూయబుల్ ఎనర్జీ (సోలార్ంవిండ్ంహైడ్రోజన్)పై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను నిర్ధారించింది. పెట్రోలులో 20 శాతం ఇథనాల్ మిక్స్‌తో రైతులకు సంవత్సరానికి రూ.50 వేల కోట్ల అదనపు ఆదాయం లభించనుంది. 2030 నాటికి భారతదేశం 500 గిగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ప్రతి రైల్వేస్టేషన్ సీలింగ్‌పై సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేస్తున్నది. దేశ వ్యాప్తంగా 63,000 గ్రామాల్లోని 5 కోట్ల మంది గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రధానమంత్రి జన్ జాతియా ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకాన్ని తీసుకొచ్చింది. చెత్త సేకరించే వారి కోసం నమస్తే పథకానికి శ్రీకారం చుట్టి, వారి సామాజిక, ఆర్థిక సాధికారతకు దోహదపడుతోంది. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడానికి 2.9 లక్షలకు పైగా దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం వలస చట్టాల స్థానంలో మూడు కొత్త క్రిమినల్ చట్టాలు తెచ్చింది. వీటిలో శిక్ష కన్నా న్యాయంపైనే దృష్టి పెట్టింది. 2250 కోట్ల నిధులతో నేషనల్ ఫోరెన్సిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎన్‌హాన్స్‌మెంట్ స్కీమ్ ప్రవేశపెట్టి సకాలంలో, శాస్త్రీయంగా ఆధారాల పరిశీలన చేస్తున్నది. ఒడిశా, జార?ండ్, బిహార్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పూర్వోదయ ప్రణాళిక రూపొందించారు. మోదీ తీసుకున్న ప్రతి నిర్ణయం, ప్రతి కార్యక్రమం వికసిత్ భారత్ ఏ2047కు దోహదం చేసేదే.

## ఆ ర్యాలీలో మా 'కమ్యూనికేషన్' పేలవం

## యూఎస్ సీక్రెట్ సర్వీస్ అంగీకారం

# ట్రంప్ భద్రతలో వైఫల్యం



వాషింగ్టన్: మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై జూలైలో హత్యాయత్నం జరిగిన ర్యాలీలో భద్రతా వైఫల్యాలను యూఎస్ సీక్రెట్ సర్వీస్ అంగీకరించింది. తమ సమీక్షలో వెల్లడైన వైఫల్యాలను శుక్రవారం వివరించింది. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ నిర్వహించిన ఔట్‌డోర్ కార్యక్రమంలో షూటర్ థామస్ మాథ్యూ క్రూక్స్ కాల్పులు జరపడం, కుడి చెవికి గాయంతో ఆయన త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడం తెలిసిందే. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ఈ ర్యాలీలో కాల్పుల్లో ఇద్దరు గాయపడగా, అగ్నిమాపక సిబ్బంది మరణించారు. కాల్పులు జరిపిన క్రూక్స్‌ను సీక్రెట్ సర్వీస్ సిబ్బంది కాల్చి చంపారు. ఈ ఘటన తరువాత సీక్రెట్ సర్వీస్ డైరెక్టర్ కింబర్లీ చీట్లే రాజీనామా చేశారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు సెలవులో వెళ్లారు. దీనిపై సమీక్ష నిర్వహించిన సీక్రెట్ సర్వీస్ ప్రణాళిక, దాని అమలులో లోపాలను గుర్తించిందని తాత్కాలిక డైరెక్టర్ రోనాల్డ్ రోవ్ జూనియర్ తెలిపారు. అడ్వాన్స్ టీంలోని కొందరు చాలా శ్రద్ధగా వ్యవహరించగా, మరికొందరి అలసత్వం భద్రతా ప్రోటోకాల్స్ ఉల్లంఘనకు దారితీసిందన్నారు.

### హెచ్చరికలు లేవు..

స్థానిక యంత్రాంగంతో పేలవమైన కమ్యూనికేషన్, మొబైల్ పరికరాలపై అతిగా ఆధారపడటం, సమాచారం పక్కదారి పట్టడం వంటి సమస్యలను గుర్తించామని రోవ్ తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం సుమారు 18:10 గంటలకు కౌంటర్ స్నైపర్ రెస్పాన్స్ ఏజెంట్‌కు సీక్రెట్ సర్వీస్ సెక్యూరిటీ రూమ్ కాల్ చేసి.. ఏజీఆర్ భవనం పైకప్పుపై ఒక వ్యక్తి ఉన్నట్లు తెలిపింది. అయితే సీక్రెట్ సర్వీస్ రేడియో నెట్‌వర్క్ ద్వారా ఆ కీలక సమాచారం ప్రసారం కాలేదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు దానికి ప్రతిస్పందించేందుకు కాక, ఏదీ జరగకుండా నివారించేందుకు సీక్రెట్ సర్వీస్‌కు అదనపు నిధులు, సిబ్బంది, పరికరాలు అవసరం... ట్రంప్‌పై హత్యాయత్నాన్ని దర్యాప్తు చేస్తున్న కాంగ్రెషనల్ టాస్క్‌ఫోర్స్ తెలిపింది. ఉద్యోగులను జవాబుదారీ చేయడం విషయంలో రోవ్‌ను అనుసరించాలని, స్వతంత్ర దర్యాప్తునకు సహకరించాలని, సీక్రెట్ సర్వీస్‌లో అలసత్వానికి స్థానం ఉండకూడదని సూచించింది.

### అధ్యక్షుడితో సమాన భద్రత..

గత వారాంతంలో ఫ్లోరిడాలోని వెస్ట్‌పామ్ బీచ్‌లోని గోల్ఫ్‌కోర్స్‌లో ట్రంప్‌పై రెండోసారి హత్యాయత్నం జరగడంతో భద్రతకు డిమాండ్ పెరిగింది. అధ్యక్షుడు, ఉపాధ్యక్షులతో సమానంగా అధ్యక్ష అభ్యర్థులకు సీక్రెట్ సర్వీస్ భద్రతను పెంచే బిల్లును అమెరికా ప్రతినిధుల సభ శుక్రవారం ఏకగ్రీవంగా ఆమోదించింది. సెనేట్ ఓటింగ్, అధ్యక్షుడు జో బైడెన్ సంతకం పూర్తయితే ఈ బిల్లు చట్టరూపం దాల్చుతుంది. అయితే ట్రంప్‌కు ఇప్పుడు అధ్యక్షుడితో సమానమైన రక్షణ కల్పిస్తున్నామని రోవ్ చెప్పారు. సీక్రెట్ సర్వీస్ పనిచేసే వాతావరణానికి ముప్పు విపరీతంగా ఉందని ఆదివారం జరిగిన ఘటన రుజువు చేస్తోందని రోవ్ అన్నారు. ఇక ఫ్లోరిడాలో గన్‌మెన్ ట్రంప్‌వైపు చూడను కూడా చూడలేదని, ముందే అతన్ని అరెస్టు చేశామని తెలిపారు.

## భక్తులు సాయంత్రం పూజా సమయంలో క్షమా మంత్రాన్ని పఠించాలి



**అమరావతి,:** శ్రీవారి లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పునరుద్ధరింపజేసేందుకు సోమవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టీటీడీ నిర్వహించింది.శాంతి హోమం నిర్వహించిన తరువాత ఆలయం వెలుపల టీటీడీ ఈవో శ్యామలరావు, టీటీడీ, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడారు. శ్రీవారి ఆలయంలో ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు రుత్వికులు వాస్తు శుద్ధి, కుంభజాల సంప్రోక్షణ నిర్వహించారని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. ఈ శాంతి హోమం ద్వారా భక్తులు లడ్డూ ప్రసాదం, నైవేద్యం నాణ్యతపై తమకున్న భయాలను, అపోహలను పక్కన పెట్టవచ్చు అని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు శ్రీ మోహనరంగాచార్యులు మీడియాతో మాట్లాడారు.యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు.పూర్ణాహుతి అనంతరం కుంభ ప్రోక్షణ నిర్వహించి విశేష నైవేద్యం కూడా సమర్పించినట్లు చెప్పారు.ఇక నుంచి లడ్డూ ప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, శ్రీవారి భక్తులు సంతోషంగా లడ్డూ ప్రసాదాలను స్వీకరించవచ్చని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి భక్తులు తమ ఇంటిలో దీపారాధన చేసే సమయంలో, క్షమా మంత్రాలైన ఓం నమో నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ, ఓం నమో వేంకటేశాయ" లను పఠించి శ్రీవారి అనుగ్రహం పొందగలరని టీటీడీ ఈవో శ్యామలరావు, తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీవారి భక్తులకు మనవి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్ద జీయర్ స్వామి, తిరుమల శ్రీ చిన్న జీయర్ స్వామి తిరుమల శ్రీవారి ఆయం ప్రధానార్చకులు గోవిందరాజ దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, ఆగమ సలహాదారులు రామకృష్ణ దీక్షితులు, సీతారామ దీక్షితులు, వేదపారాయణదారులు, రుత్వికులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎమ్మెల్యేలకు షాకిచ్చిన కెఏ.పాల్



హైదరాబాద్: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ 'ప్రజాశాంతి పార్టీ' అధ్యక్షుడు కెఏ.పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు, పది మంది పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి మారడం రాజ్యాంగ విరుద్ధం అని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కెఏ.పాల్ తన పిటిషన్ లో కోరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బిఆర్ఎస్ టికెట్ పై గెలుపొంది, ఆరునెలలు గడవక ముందే మరో పార్టీలోకి జంప్ చేశారని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. రాజీనామా చేయకుండ వేరే పార్టీలో చేరడం తప్పని, అది చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే కాగలదని వాదించారు. కెఏ.పాల్ పిటిషన్ పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం పార్టీ మారిన10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. స్పీకర్ కి కూడా తాకీదులు జారీ చేసింది. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోకుంటే సుమోటోగా కేసును విచారిస్తామని అసెంబ్లీ స్పీకర్ కు స్పష్టం చేసింది. ఇప్పుడు కెఏ.పాల్ పిటిషన్ పై స్పందించిన హైకోర్టు ఫిరాయింపు ఎమ్మెల్యేలను మరింత ఇరకాటంలో పడేసింది.

## మణిపూర్లో డెంగ్యూ విజృంభణ..




హైదరాబాద్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో డెంగ్యూ విజృంభిస్తోంది. గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఈ వైరస్ కారణంగా వెస్ట్ ఇంఫాల్ జిల్లాలో ఓ మరణం కూడా సంభవించింది. సెప్టెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 448 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అందులో ఇంఫాల్ వెస్ట్లో అత్యధికంగా 259 కేసులు వెలుగు చూశాయి. ఇక ఇంఫాల్ ఈస్ట్లో 117 కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ కూడా ధ్రువీకరించారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టులో 148 కేసులు నమోదైనట్లు చెప్పారు. సెప్టెంబర్ 13 నాటికి ఆ సంఖ్య 230కి పెరిగిందన్నారు. డెంగ్యూ వ్యాప్తిని అరికట్టేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. డెంగ్యూ నివారణకు ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఓ వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ తేలితే అతను ఉన్న 100 మీటర్ల పరిధిలో ఫాగింగ్ చేస్తున్నట్లు చెప్పారు. అయితే, సమాజ భాగస్వామ్యం లేకుండా ఇన్ఫెక్షన్ను నియంత్రించడం కష్టమన్నారు. డెంగ్యూ దరిచేరకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పూల కుండీలతోపాటు తమ ఇళ్లలో, చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డెంగ్యూపై పోరాటంలో దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించడమే కీలకమని చెప్పారు.

## కాంగ్రెస్ దళిత వ్యతిరేక పార్టీ.. సెల్జాను అవమానించింది



తోహనా: కాంగ్రెస్ దళిత వ్యతిరేక పార్టీ అని భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షావిమర్శించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తోహనాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. దళిత నేతలైన కుమారి సెల్జా, అశోక్ తన్వార్ వంటి నేతలతో పాటు ప్రతి ఒక్కరినీ ఆ పార్టీ అవమానించిందని మండిపడ్డారు. రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ అమెరికాలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన అమిత్ షా.. ఈ దేశంలో ఎస్సీలు, ఓబీసీల రిజర్వేషన్లను కాపాడేవారు ఎవరైనా ఉన్నారంటే.. అది ప్రధాని నరేంద్ర మోదీ ఒక్కరేనన్నారు. 'గత పదేళ్లుగా హరియాణాలోని ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేశాం. రాబోయే ఐదేళ్లకు మళ్లీ భాజపాను ఆశీర్వదించండి. కేంద్రంలో మోదీ సర్కార్ ఉంది.. ఇక్కడ భాజపా ప్రభుత్వం ఏర్పాటైతే.. ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ హరియాణాను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతుంది. గతంలో కాంగ్రెస్ పాలనలో హరియాణా రైతుల భూముల విషయంలో అవినీతికి పాల్పడ్డారు" అని అమిత్ షా ఆరోపించారు. కుమారి సెల్జా ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీగా, సీడబ్ల్యూసీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ఆమె అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి కనబరచగా.. అందుకు అధిష్ఠానం నిరాకరించింది. అలాగే, కొన్నేళ్ల పాటు కాంగ్రెస్లో కీలక నేతగా ఉన్న అశోక్ తన్వార్ ఈ ఏడాది జనవరిలో భాజపాలో చేరిన విషయం తెలిసిందే.

# గ్లేసియర్ టూరిజం... ప్రాణాంతకం!

### విషాదాంతమవుతున్న పర్యటనలు
### శరవేగంగా కరిగిపోతున్న గ్లేసియర్స్
### మంచులో చిక్కి పర్యాటకుల దుర్మరణం

తెల్లని రంగులో మెరిసిపోతూ చూడగానే మనసుకు హాయిగొలిపే హిమానీ నదాలు (గ్లేసియర్స్) మనసును ఇట్టే ఆకర్షిస్తాయి.



వాటికి సమీపంలోకి వెళ్లాలని, మంచును బంతులుగా చేసి ఆడుకోవాలని, మంచు ముద్దలతో గుహలాగా చేసుకొని అందులో సేదదీరాలని పర్యాటకులు ఆరాటపడుతుంటారు. అందుకే గ్లేసియర్ టూరిజానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. గ్లేసియర్స్ ఉన్న దేశాలకు ఈ పర్యాటకంతో భారీ ఆదాయం లభిస్తోంది. హిమానీనదాలను ప్రత్యక్షంగా చూసేందుకు జనం పోటెత్తుతున్నారు. అయితే ఆనందం మాటున విషాదం అన్నట్లుగా గ్లేసియర్ టూరిజం ప్రాణాంతకంగా మారుతోంది. గ్లోబల్ వార్మింగ్ దెబ్బకు కొన్నేళ్లుగా గ్లేసియర్స్ శరవేగంగా కరిగిపోతుండటం పర్యాటకుల పాలిట శాపమవుతోంది. హిమానీ నదాలను సందర్శించే క్రమంలో కొన్నేళ్లలో పదుల సంఖ్యలో మృతి చెందారు. మంచులో చిక్కి విగత జీవులయ్యారు. వాతావరణాన్ని ముందుగానే అంచనా వేయడానికి ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి ఉన్నా గ్లేసియర్లలో పరిస్థితులు అనూహ్యం. అవి ఎప్పుడు ఎలా మారుతాయో చెప్పలేమని గ్లేసియర్ గైడ్లు అంటున్నారు. "అప్పటిదాకా రాయిలా స్థిరంగా కనిపించే మంచు క్షణాల్లో కరిగిపోతుంది. ఆ సమయంలో అక్కడు వాళ్లంతా మంచులో కూరుకుపోయి మరణించాల్సిందే" అని చెబుతున్నారు...! వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా ధ్రువాల్లో మంచు కరిగిపోతోంది. భూమిపై ఉన్న మొత్తం గ్లేసియర్లలో 2100 నాటికి సగం అంతరించిపోతాయని సైంటిస్టులు చెబుతున్నారు. ఇప్పటికే అవి చాలావరకు కరిగిపోయాయి కూడా. అందుకే సాహసికులు త్వరపడుతున్నారు. గ్లేసియర్లను సందర్శించడం చాలామందికి ఒక కల. దాన్ని నిజం చేసుకోవడానికి ధ్రువపు ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు. గ్లేసియర్ పర్యాటకాన్ని 'లాస్ట్-చాన్స్ టూరిజం'గా భావిస్తున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ ఒట్టావా అసోసియేట్ ప్రొఫెసర్ జాకీ డాసన్ చెప్పారు.

### కరిగే మంచు.. పెను ముప్పు

సాధారణంగా ఎండాకాలంలోనే గ్లేసియర్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్టు నిపుణులు గుర్తించారు. గ్లేసియర్ల ఉపరితలంపై మంచు కరుగుతుండడంతో వాటిపై ఒత్తిడి పెరుగుతోంది. దాంతో ముక్కలుగా విచ్ఛిన్నమవుతున్నాయి. స్థిరంగా ఉన్న గ్లేసియర్ కంటే కరుగుతున్నవి మరింత ప్రమాదకరం. వాటికి దూరంగా ఉండాలని అసోసియేషన్ ఆఫ్ ఐస్లాండ్ మౌంటెయిన్ గైడ్స్ ప్రతినిధి గరార్ సిగుర్జాన్సన్ చెప్పారు. కొన్నేళ్ల క్రితం వరకు గ్లేసియర్లపై సమ్మర్ స్కీయింగ్కు జనం అమితాసక్తి చూపేవారు. ప్రమాదాల నేపథ్యంలో వేసవి కాలంలో స్కీయింగ్ను చాలా దేశాలు రద్దు చేశాయి. ప్రమాదాలు, మరణాల పెరుగుతున్నా పర్యాటకుల సంఖ్య తగ్గడం లేదు!

### ఎన్నెన్ని విషాదాలో...!

2019లో అలాస్కాలోని వాల్డెజ్ గ్లేసియర్లో చిక్కుకొని ముగ్గురు పర్యాటకులు మరణించారు. వీరిలో ఇద్దరు జర్మన్లు, ఒకరు ఆస్ట్రేలియన్. 2018లో అలాస్కా గ్లేసియర్లలో రెండు ప్రమాదాల్లో 32 ఏళ్ల మహిళ, ఐదేళ్ల బాలుడు చనిపోయారు. 2022 జూలైలో ఉత్తర ఇటలీలో మార్మోలడా గ్లేసియర్ నుంచి 64 వేల మెట్రిక్ టన్నుల మంచు, నీరు, రాళ్లు విరిగిపడ్డాయి. మంచు మొత్తం నదిలా పారుతూ దిగువన పర్యాటకులను ముంచెత్తింది. దాంతో 11 మంది మరణించారు. 2023లో ఐస్లాండ్లోని ఓ గ్లేసియర్లో మంచు గుహ హఠాత్తుగా కుప్పకూలడంతో అమెరికన్ టూరిస్టు మృతి చెందాడు. ఇది ఐస్లాండ్లో సంచలనం సృష్టించింది. గ్లేసియర్ టూరిజం సంస్థలు వేసవిలో ఐస్ కేవ్ టూర్లను నిలిపేశాయి. పర్యాటకుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాయి.

# చర్చ కాదు, రచ్చ



మాట్లాడగలగడం, మేధ వికసించడం మానవ చరిత్రలో మహత్తర ఘట్టాలంటారు శాస్త్రవేత్తలు. అవి లేకపోతే మనిషి మనుగడా, ఆ మనుగడతో పెనవేసుకున్న ప్రపంచమూ ఇప్పటిలా ఉండేవే కావు. మేధ జ్ఞానాన్ని పెంపొందిస్తే, దానిని నలుగురికీ పంచేది మాటే. మాట నేర్చిన తొలిరోజుల్లో దాని ప్రభావానికి ఆశ్చర్య చకితుడైన మనిషి దానికి మహత్తును ఆపాదించి మంత్రంగా మార్చు కున్నాడు. నిత్య జీవనంలో దాని లౌకికమైన విలువనూ గుర్తించాడు. ఒంటరి మనిషిలో స్వగతంగా ఉన్న మాట, మరో మనిషి జత కాగానే సంభాషణ అయిందిబీ మరికొందరు జత పడితే చర్చ అయిందిబీ శ్రోతలు పెరిగిన కొద్దీ ప్రసంగమైంది. వీటిలో ప్రతి ఒక్కటీ జ్ఞానవ్యాప్తికి వాహిక అయింది. చర్చనే వాద, ప్రతివాదమనీబీ సంవాదమనీబీ ఆంగ్లంలో డిబేట్, డిస్కషన్ అనీ అంటున్నాం. చర్చలేని సందర్భం మానవ జీవితంలో ఉండనే ఉండదు. కుటుంబ స్థాయి నుంచి, దేశస్థాయి వరకూ నిరంతరం చర్చ సాగుతూనే ఉంటుంది. చర్చకు వస్తువు కాని విషయమూ ఉండదు. భూమి సూర్యుడి చుట్టూ తిరిగినట్టే మానవ ప్రపంచం చర్చ చుట్టూ తిరుగుతుంది. దేనినైనా సరే చర్చించే అభ్యాసం మనకు కొత్తది కాదంటూ నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ 'ది ఆర్యుమెంటేటివ్ ఇండియన్'(సంవాద భారతీయుడు) అనే పుస్తకమే రాశాడు. రామాయణ, మహాభారతాల్లో, భగవద్గీతలో, ఉపనిషత్తుల్లో చర్చలూ, వాదప్రతివాదాలూ ఎలా సాగాయో ఎత్తిచూపాడు. హెచ్చు, తగ్గుల సమాజంలో కిందిమెట్టు మీద ఉన్న స్త్రీ, పురుషవర్గాల గొంతుకూ మన సంవాద సంప్రదాయం ఎంతోకొంత చోటిచ్చిందన్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్యం వేళ్ళు చర్చలోనే పాతుకున్నాయంటూ, ప్రత్యేకించి మన దేశంలోని రకరకాల అసమానతలను ప్రజాస్వామికంగా పరిష్కరించుకోడానికి మనదైన సంవాద సంప్రదాయం స్ఫూర్తినిస్తుందన్నాడు. రామాయణంలో రాముడికి పట్టాభిషేక నిర్ణయాన్ని దశరథుడు అందిరినీ సంప్రదించే తీసుకుంటాడు. జాబాలికి, రాముడికి జరిగిన సంవాదం మరో ఉదాహరణ. పరలోకం లేదనీ, పితృవాక్పాలన అర్థరహితమనీ, ప్రత్యక్షంగా కనిపించే రాజ్యాన్ని అనుభవించమనీ జాబాలి అన్నప్పుడు రాముడు అతని మాటలు ఖండిస్తూ, నువ్వు చెప్పినట్లు చేస్తే ప్రజలు నన్నే ఆదర్శంగా తీసుకుని విచ్చలవిడిగా సంచరిస్తారంటాడు. విభీషణ శరణాగతి లాంటి ప్రతి సందర్భంలోనూ రాముడు సహచరులతో చర్చించే నిర్ణయం తీసుకుంటాడు. మహాభారతంలో ధర్మరాజు తనను జూదంలో ఒడ్డి ఓడినప్పుడుబీ తన్నోడి నన్నోడెనా, లేక నన్నోడి తన్నోడెనా అన్న చర్చను ద్రౌపది సభాముఖంగా లేవదీస్తుంది. ధర్మరాజు యుద్ధానికి విముఖుడైనప్పుడు యుద్ధపక్షాన వాదిస్తుంది. బృహదారణ్యకో పనిషత్తులో గార్గి అనే విదుషీమణి యాజ్ఞవల్క్యునితో వాదోపవాదాలు జరిపి ఓటమిని హుందాగా ఒప్పుకుంటుంది. యాజ్ఞవల్క్యునికి, అతని భార్య మైత్రేయికి జరిగిన సంవాదం గురించి కూడా ఉపనిషత్తు చెబుతుంది. ప్రత్యామ్నాయ చింతన నుంచి, ప్రతివాదం నుంచి, ప్రతిపక్షం నుంచే జైన, బౌద్ధ తాత్వికతలు అభివృద్ధి చెందాయి. అద్వైతవాది అయిన శంకరాచార్యుడు, కర్మవాది అయిన మండనమిశ్రునితోనూ, అతని భార్య ఉభయభారతితోనూ రోజుల తరబడి వాదోపవాదాలు జరిపి ఓడిస్తాడు. ఇప్పటిలా ప్రచురణ, ఎలక్ట్రానిక్, ఇంటర్నెట్ ఆధారిత సామాజిక మాధ్యమాలు లేని కాలంలో సైతం మనిషి తనే సంచార మాధ్యమంగా మారి, దూరభారాలను జయించి పండిత పరిషత్తులను మెట్టాడుబీ వాద, ప్రతివాదాలలో ప్రకర్షను చాటి జ్ఞానవిజ్ఞాన వ్యాప్తికి వేగుచుక్క అయ్యాడు. అలాంటి ఒక పండిత స్పర్థలోనే శ్రీనాథ మహాకవి "పగుల గొట్టించి తుద్భటవివాద ప్రౌఢి గౌడడిండిమభట్టు కంచుఢక్క" అని చెప్పుకున్నాడు. నిన్నమొన్నటి వరకూ కాశీ, బెంగాల్లోని నవద్వీపం మొదలైనవి విద్వత్పరీక్షలకు పట్టుగొమ్మలుగా ప్రసిద్ధికెక్కాయి. అయల సోమయాజుల గణపతిశాస్త్రి అనే పండితుడు ఆంధ్రదేశం నుంచి నవద్వీపం వెళ్ళి అక్కడి విద్వజ్జనాన్ని మెప్పించి 'కావ్యకంఠ' బిరుదును అందుకొని వచ్చాడు. పురాతన నాగరికతలన్నీ సంవాద సంప్రదాయాన్ని పెంచి పోషించినవే. ప్రాచీన గ్రీకు తాత్వికుడు సోక్రటిస్ అభివృద్ధి చేసిన ప్రశ్నోత్తరాల సంవాద శైలి 'సోక్రటిక్ డైలాగ్' పేరిట ఒక వచనరచనా ప్రక్రియగా సారస్వతంలో భాగమైంది. సాంస్కృతిక పునరుజ్జీవనం దరిమిలా యూరప్లో ఆధునిక చర్చారూపాలు అభివృద్ధి చెంది, సంవాద సమాజాలు ఏర్పడి వైజ్ఞానిక వికాసాన్ని కొత్తపుంతలు తొక్కించాయి. సంవాద ప్రక్రియ నిర్దిష్టమైన రూపురేఖలు తెచ్చుకుని పాఠశాల నుంచి, విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యలో భాగమైంది. అందులో పోటీపడే విద్యార్థుల తర్ఫీదుకు శిక్షకులు అవత రించారు. ఆల్ఫ్రెడ్ స్నైడర్, మాక్స్ వెల్ ష్లూనర్ అనే ఇద్దరు శిక్షకులు సంవాదకళను అనేక కోణాల నుంచి చర్చిస్తూ, నిర్వచిస్తూ 'మెనీ సైడ్స్- డిబేట్ ఎక్రాస్ కరిక్యులమ్' అనే పుస్తకం వెలువరించారు. ఈ మొత్తం నేపథ్యం నుంచి చూసినప్పుడు మన పరిస్థితే ఆశ్చర్యకరం. రాచరికపు రోజుల్లోనే మనం తీర్చిదిద్దుకున్న సంవాద సంప్రదాయం ప్రజాతంత్రంలో అక్కరకు రాకుండాపోయింది. ఇన్నేళ్ళ ప్రజాస్వామ్యంలో కీలక సంవాద కేంద్రాలైన శాసనసభలకు వేలసంఖ్యలో ప్రతినిధులను పంపుకున్నా, పంపుతున్నా సంవాద విధివిధానాల శిక్షణ అంచెలంచెల విద్యలో ఇప్పటికీ భాగం కాలేదు. ఎక్కడైనా పాఠ్యేతర అంశంగా కొన ఊపిరితో ఉన్నా కార్పొరేట్ చదువులు దానినీ పాడి ఎక్కించాయి. కొత్తగా సామాజిక మాధ్యమాల వెల్లువ సంవాదపు బరిలో ప్రతి ఒకరికీ అవకాశమిచ్చి మేలు చేసినా విధివిధానాల శిక్షణ లేక చర్చ రచ్చగా మారడంబీ ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు కావలసిన సంవాదం విషవాయువు కావడం చూస్తున్నాం!

# భూమి వైపుగా దూసుకొస్తున్న ఆస్టరాయిడ్ అపోఫిస్..!
## దిశ మారితే విధ్వంసం తప్పదంటూ శాస్త్రవేత్తల ఆందోళన..!

విశ్వంలో గ్రహశకలం దూసుకెళ్తుంటాయి. వీటికి స్థిరమైన మార్గం, గమ్యం లేకుండా సంచరిస్తుంటాయి. వీటి నుంచి భూమికి ముప్పు పెంచి ఉన్నది. ఇప్పటికే గ్రహశకలాలు భూమి దిశగా దూసుకువచ్చి మండిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. చిన్న చిన్న గ్రహశకలాలు కావడంతో ప్రమాదం తప్పినట్లయ్యింది. అయితే, భారీ గ్రహశకలాలు భూమిని ఢీకొడితే విధ్వంసం తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. తాజాగా భారీ గ్రహశకలం భూమికి దగ్గరగా రాబోతున్నది. ఈ గ్రహశలం పేరు అపోఫిస్. దీనికి 'గాడ్ ఆఫ్ డిస్ట్రాక్షన్' పేరు కూడా ఉన్నది. ఈ గ్రహశకలానికి ఈజిప్ట్కు చెందిన అపెప్ దేవుడి పేరు పెట్టారు. అయితే, ఈ ఆస్టరాయిడ్ 2029లో భూమికి అత్యంత సమీపంలోకి రానున్నది. కేవలం 30,600 కిలోమీటర్ల దూరం నుంచి వెళ్తుందని పేర్కొన్నారు. ఈ గ్రహశకలాన్ని నేరుగా కంటితో చూడవచ్చని చెప్పారు. అపోఫిస్ ఆస్టరాయిడ్ మరికొన్ని చిన్న గ్రహశకలాలను ఢీకొట్టుకుంటూ వెళ్తే తన మార్గాన్ని మార్చుకునేందుకు అవకాశం ఉందని తాజాగా పరిశోధనల్లో తేలిందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో భూమి వాతావరణంలోకి ప్రవేశించే అవకాశాలు లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆస్టరాయిడ్ 1230 అడుగుల వెడెల్పు.. దాదాపు మూడున్నర ఫుట్బాల్ మైదానాల విస్తీర్ణానికి సమానంగా ఉంటుందని పేర్కొన్నారు. దాంతో ఈ గ్రహశకలం భూమిని ఢీకొంటే భారీ విధ్వంసం ఏర్పడుతుందని.. అయితే, ఇలా జరిగేందుకు చాలా తక్కువ అవకాశాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఇందులో ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదన్నారు. గ్రహశకలం భూమిని తాకే అవకాశాలు చాలా తక్కువ అని అధ్యయనం రచయిత యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ అంటారియో ఖగోళశాస్త్రవేత్త పాల్ వీగెర్ట్ పేర్కొన్నారు. 2029లో.. ఆ తర్వాత భవిష్యత్లో భూమిని ఢీకొట్టే మార్గంలో మరో గ్రహశకలం అపోఫిస్ను ఢీకొట్టే అవకాశం మిలియన్లో ఒకటి మాత్రమేనని.. చిన్న గ్రహశకలమైనా అపోఫిస్ మార్గాన్ని ప్రమాదకరంగా మారుస్తుందని పేర్కొన్నారు. ఈ గ్రహశకలం 2029లో భూమికి దగ్గరగా వస్తుందని.. ఈ క్రమంలో చిన్న గ్రహశకలాలను ఢీకొట్టే అవకాశం ఉందన్నారు. ఈ గ్రహశకలాన్ని 2004లో గుర్తించారు. ఈ ఆస్ట్రరాయిడ్ భూమిని ఢీకొట్టేందుకు అవకాశం ఉందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. తాకే అవకాశాలు తక్కువగానే ఉన్నా.. ఢీకొట్టే అవకాశాలను తోసిపుచ్చేందుకు అవకాశం లేదన్నారు. ఆస్ట్రాయిడ్ పేరు అపోఫిస్ 99942. ఇది ప్రమాదకరమైన ఆస్టరాయిడ్స్లో అగ్రస్థానంలో ఉన్నది.

